

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 28, జూన్ 2025 | 16 పేజీలు




# అడవి బిడ్డనే...

## మంత్రి సీతక్క

2వ పేజీలో...

### గిరిజనుల సంక్షేమం,అభివృద్ధి కోసమే నా జీవితం అంకితం

### మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట
### సామాజిక మాధ్యమాలలో విడుదలైన లేఖ..?
### అ లేఖ మావోయిస్టు పార్టీ ఇచ్చిందా...? లేదా...?
### అనే దానిపై స్పష్టత లేదన్న మంత్రి సీతక్క





ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : జి. ఓ నెంబర్ 49... జంతు పులుల కోసమా...? మానవ పులుల కోసమా...? అని ప్రశ్నిస్తూ మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట సామాజిక మాధ్యమాలలో విడుదలైన లేఖ ఏజెన్సీ ప్రాంతంలో పెను అలజడి రేపుతోంది.అ లేఖ మావోయిస్టు పార్టీ ఇచ్చిందా...?లేదా...? అనే దానిపై స్పష్టత లేదు.

**లేఖలోని సారాంశం ఇది...**

ఆదివాసి ప్రజల హక్కుల కోసం జల్, జంగల్, జమీన్ ఉద్యమానికి నాయకత్వం వహించి అమరజీవిగా ఆదివాసుల ఉద్యమ స్ఫూర్తిగా ఉన్న కొంరంభీం పేరుతో ఏర్పాటైన జిల్లాలోని సుమారు 339 గ్రామాలను, ప్రజలను ఖాళీ చేయించాలని తెచ్చిన జీ.వో. నెం. 49.. 05మే 2025 ని రద్దు చేయాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుంది.

# కట్ట తవ్వారు... వదిలేసారు..!

### నిలిచిపోయిన తూము పనులు.. కుంట కట్టకు పొంచి ఉన్న ప్రమాదం.. పట్టించుకోని అధికారులు



2వ పేజీలో...

గూడూరు, జూన్ 27, ప్రభాతవార్త : కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయే పరిస్థితి వచ్చిందంటే ఇదేనేమో..! తూము బ్లాక్ అయి నీళ్ల రావడం లేదని మరమ్మతుల పనులు చేపడితే మొదలు పెట్టిన రెండవ రోజు నుండే ఆ పనులు నిలిచిపోగా కుంట కట్టకే ప్రమాదం పొంచి ఉన్న వ్యవహారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నెలకొని ఉంది. పనులు నిలిచిపోయి పదిహేను రోజులవుతున్నా, అడ్డంగా కట్ చేసి ఉన్న కట్టకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నా ఐబి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తున్నది.








# నేను అడవి బిడ్డనే... మంత్రి సీతక్క



### గిరిజనుల సంక్షేమం,అభివృద్ధి కోసమే నా జీవితం అంకితం.

### మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట సామాజిక మాధ్యమాలలో విడుదలైన లేఖ..?

### అ లేఖ మావోయిస్టు పార్టీ ఇచ్చిందా...? లేదా...?

### అనే దానిపై స్పష్టత లేదన్న మంత్రి సీతక్క

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

జి. ఓ నెంబర్ 49... జంతు పులుల కోసమా...? మానవ పులుల కోసమా...? అని ప్రశ్నిస్తూ మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట సామాజిక మాధ్యమాలలో విడుదలైన లేఖ ఏజెన్సీ ప్రాంతంలో పెను అలజడి రేపుతోంది.అ లేఖ మావోయిస్టు పార్టీ ఇచ్చిందా...?లేదా...? అనే దానిపై స్పష్టత లేదు.లేఖలోని సారాంశం ఇది...ఆదివాసి ప్రజల హక్కుల కోసం జల్, జంగల్, జమీన్ ఉద్యమానికి నాయకత్వం వహించి అమరజీవిగా ఆదివాసుల ఉద్యమ స్ఫూర్తిగా ఉన్న కొంరంభీం పేరుతో ఏర్పాటైన జిల్లాలోని సుమారు 339 గ్రామాలను, ప్రజలను ఖాళీ చేయించాలని తెచ్చిన జీ.వో. నెం. 49.. 05మే 2025 ని రద్దు చేయాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ జీవో ఉద్దేశ్యం జంతుపులుల కోసం కాదు అనేది వాస్తవం. ఇది మానవ పులులైన మోడీ, అమిత్ షా మానసపుత్రులైన అదాని, అంబాని కార్పోరేట్ సంస్థల కోసమే అనేది అందరూ గమనించాలి.వేల సంవత్సరాలుగా అడవిని, అడవిలోని అన్ని రకాల జంతువులను కాపాడుతూ సహజీవనం చేస్తున్న మూలవాసులను అడవికి దూరం చేసి, వారి జీవనాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను మరీ ముఖ్యంగా అటవీ సంపదను కొల్లగొట్టడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలలో 3 జిల్లాలు పూర్తిగా కనుమరుగవుతాయి. కొమరంభీం జిల్లా, ములుగు జిల్లా, భద్రాద్రి జిల్లాలు తెలంగాణ చిత్రపటంలో ఇక కనపడవు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నియోజకవర్గాల్లో సుమారు 10 నియోజకవర్గాలు రానున్న రోజుల్లో వాటి ఊసే ఉండదు.భారతదేశంలోని మైదాన ప్రాంతాలు, చెరువులు, నదులు, కొండలు, గుట్టలు మెదలగు వాటిని సర్వనాశనం చేసిన దోపిడీదారులు ఇక భారత రాజ్యాంగంలోని 5, 6వ షెడ్యూల్ ప్రాంతాలను, సంపదను దొంగిలించడానికి పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారు.ఇందుకోసం జంతు సంరక్షణ, పర్యావరణం పేర్లతో ఈ దేశ మూలవాసులైన ఆదివాసులను అడవి నుండి వెల్లగొట్టడానికి పెద్ద ఎత్తున పోలీస్ బలగాలతో చిత్ర హింసలకు గురిచేస్తూ చంపుతున్నారు. టైగర్ ఫారెస్ట్ కారిడార్ పేరుతో ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లోని సిర్పూర్ యు, వాంకిడి, జైనూర్, కెరమెరి, ఆసిఫాబాద్, రెబ్బన, కాగజ్నగర్, నార్నూర్, సిర్పూర్ (టి), చింతల మానపల్లి, గాజుగూడ, బెజ్జూర్, లింగాపూర్, పెంచికలపేట మొదలగు మండలాల ప్రజలను ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్న అన్ని రకాల ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికే ఈ అనాలోచిత నిర్ణయాల పట్ల ఐక్య రాజ్యసమితి నిపుణులు,మానవహక్కుల విభాగం భారత ప్రభుత్వానికి ఈ ప్రయత్నాలు మానుకోవాలని విజ్ఞప్తి చేసింది.అడవిలోని సంపదకు,మొత్తం భూభాగానికి హక్కుదారులు మూలవాసులైన ఆదివాసులే అని భారత రాజ్యాంగం చెప్తున్నది. ఐక్యరాజ్య సమితి కూడా ఇదే విషయాన్ని పదేపదే గుర్తు చేస్తున్నది.ఇప్పటికే కిల్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆదివాసులను అడవికి దూరం చేసిన పాలకులు ఆదివాసులను కనీసం పట్టించుకోలేదు. వీరి బ్రతుకులను రోడ్డుపాలు చేసినారు.అధికారిక లెక్కల ప్రకారం సుమారు 12 లక్షల ఎకరాలతో పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసులకు భూమి హక్కు పత్రాలు కల్పిస్తామన్న హామీలు ఇప్పటికీ మొదలు కాలేదు.ప్రభుత్వం వెంటనే ఫీల్డ్ సర్వే చేసి పోడు వ్యవసాయం చేస్తున్న ఆదివాసులకు పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చి భూమాతలో కూడా నమోదు చేయాలి.వీరికి కూడా రైతు భరోసా ఇవ్వాలి. ఆదివాసి సంఘాలతో చర్చించి వారు అడుగుతున్న న్యాయ సమ్మతమైన, రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన డిమాండ్లను తప్పక వెంటనే పరిష్కరించాలి.ములుగు జిల్లాలోని ఆదివాసి ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారులు, పోలీసులు ఆదివాసులను తీవ్రఇబ్బందులకు గురి చేస్తున్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులతో, కేసుల బెదిరింపులతో గూడాలను ఖాళీ చేయించడానికి రాజ్యం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది.ఆదివాసి బిడ్డ, మాజీ నక్సలైట్ గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజక వర్గంలో ఈ విదంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరం.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసుల గురించి మాట్లాడడంలేదు అనేది అందరు మాట్లాడుకుంటున్నారు.భారత రాజ్యాంగంలోని 5 వ షెడ్యూల్ గురించి,1996 లో కాంగ్రెస్ పార్టీ తెచ్చినటువంటి పైసా చట్టం గురించి, 2006 లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్ఆర్ఎ గాని, 1/70 చట్టం గురించి సీతక్క మరచిపోయింధా? రాహుల్ గాంధీ ఆదివాసుల గురించి, భారత రాజ్యాంగం గురించి పదేపదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా? తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసి ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి భాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తున్నది.ప్రజలారా... ప్రజాస్వామికవాదులారా... బుద్ధిజీవులారా... కొన్ని వేల సంవత్సరాలుగా ఈ దేశ సంపదను కాపాడుతున్న ఈ దేశ మూలవాసులైన ఆదివాసులను కాపాడుకోవడం ప్రజలందరి భాద్యత. వాళ్ళు అడుగుతున్నది భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గ్రామ సభల నిర్ణయాధికారంతో అభివృద్ధిని కోరుకుంటున్నారు. దీనికోసం మనమందరం ఆదివాసుల హక్కుల అమలుకోసం వాళ్లకు అండగా ఉందాం. అని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట సామాజిక మాధ్యమాలలో విడుదలైన లేఖలోని సారాంశం.

## మావోయిస్టుల లేఖపై స్పందించిన మంత్రి సీతక్క..

మావోయిస్టుల విడుదల చేసిన లేఖ పేరిట సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్న ఆ లేఖ పై మంత్రి సీతక్క స్పందించారు.అ లేఖ మావోయిస్టు పార్టీ ఇచ్చిందా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదని మంత్రి సీతక్క అన్నారు.అయితే లేఖలో లేని అంశాలపై ఒక రాజకీయ పార్టీ పత్రికలు, మీడియా సంస్థలు సొంత వ్యాఖ్యానాలు చేస్తున్నాయని అన్నారు.మహిళ అని చూడకుండా అసభ్య పదజాలాన్ని వాడుతూ తమ రాజకీయ కక్షను తీర్చుకుంటున్నాయన్నారు.నేను ఎన్నడూ ప్రజలకు దూరంగా లేను.. వారంలో రెండు మూడు రోజులు ములుగు, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని తెలిపారు.నన్ను ఎన్నికల్లో ఓడించాలని ఎన్నో శక్తులు పని చేశాయి.అవే శక్తులు ఇప్పుడు నన్ను టార్గెట్ చేస్తున్నాయన్నారు.ఒక ఆదివాసి మహిళలకు జనరల్ పోర్ట్ ఫోలియో దక్కడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోందని,75 సంవత్సరాల్లో మొట్టమొదటిసారిగా ఒక కోయ మహిళకు జనరల్ పదవి వస్తే సహించలేకపోతున్నారన్నారు.జీవో 49 తో అడవి బిడ్డలు నష్టపోతారని ఆ జీవోను వ్యతిరేకించానన్నారు.మా జీవితాలకు గొడ్డలి పెట్టు లాంటి జీవోను రద్దు చేయాలని కోరాను.గిరిజన సంక్షేమ మంత్రి కాకున్నా..పార్టీలకు అతీతంగా ఎస్టీ ఎమ్మెల్యేలందరితో సమావేశమై జీవో 49 ను రద్దు చేయాలని తీర్మానించామన్నారు. ఏ హోదాలో, ఏ స్థాయిలో ఉన్నా నేను ఆదివాసి అడవి బిడ్డనే అన్నారు.వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే నా జీవితం అంకితం అన్నారు.ఆదివాసీలు, అణగారిన వర్గాల కోసం విపక్షంలో ఉన్నప్పుడు పోరాటాలు చేశానుఅధికారంలోకి వచ్చిన తర్వాత ఆదివాసులకు మేలు చేసేలా అధికారాన్ని వినియోగిస్తున్నానన్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం ఘటనలు మా దృష్టి రాగానే అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పీసీసీఎఫ్ సువర్ణ తో స్వయంగా మాట్లాడానన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు జరగకుండా చర్యలు చేపడుతామని వారు హామీఇచ్చారు.ప్రతిపక్షంలోనైన అధికార పక్షంలోనైనా నాదొకటే నినాదం..కొత్త అడవి కొట్టొద్దు.. పాత అడవిని వదిలిపెట్టదు అన్నదే నా విధానం అన్నారు.నా నియోజకర్గంలో కొంతమంది అడవి అధికారులు ఆదివాసి గుడిసెల మీద దాడి చేశారన్నారు.ఘటన నా దృష్టికి రాగానే అధికారులకు ఫోన్ చేసి వెనక్కు పంపించి వేశానన్నారు.బీఆర్ఎస్ హయాంలో ఆదివాసులపై దాడులు చేశారు..ఇప్పుడు లేని ప్రేమ ఒలక బోస్తున్నారన్నారు.చంటి పిల్లల తల్లులను జైల్లో పెట్టారు.. చెట్లకు కట్టేసి కొట్టారు...ఇప్పుడు మోసలి కన్నీరు కారుస్తున్నారన్నారు.పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పోడు సమస్యలను పరిష్కరించలేదని ప్రశ్నించారు.మావోయిస్టుల లేఖను అడ్డం పెట్టుకొని నన్ను అవమానిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారునన్ను ఓడించేందుకు వంద కోట్లు ఖర్చు చేశారని, అయినా ములుగు ప్రజలు నాకు అఖండ విజయం కట్టబెట్టారన్నారు.

# కట్ట తవ్వారు... వదిలేసారు..!

### నిలిచిపోయిన తూము పనులు

### కుంట కట్టకు పొంచి ఉన్న ప్రమాదం

### పట్టించుకోని అధికారులు





**గూడూరు, జూన్ 27, ప్రభాతవార్త :** కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయే పరిస్థితి వచ్చిందంటే ఇదేనేమో..! తూము బ్లాక్ అయి నీళ్లు రావడం లేదని మరమ్మతుల పనులు చేపడితే మొదలు పెట్టిన రెండవ రోజు నుండే ఆ పనులు నిలిచిపోగా కుంట కట్టకే ప్రమాదం పొంచి ఉన్న వ్యవహారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నెలకొని ఉంది. పనులు నిలిచిపోయి పదిహేను రోజులవుతున్నా, అడ్డంగా కట్ చేసి ఉన్న కట్టకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నా ఐబి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తున్నది. శాఖాపరమైన వేరే పనులతో బిజీగా ఉన్నామని చెపుతూ సాధారణంగా చేతులు దులిపేసుకుంటున్న అధికారుల తీరు కూడా ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. వారం రోజులుగా నిత్యం ఆకాశం మేఘావృతమవుతూ ఎప్పుడు ఎంతటి భారీ వర్షం కురుస్తుందో తెలియని పరిస్థితిలో తెంపి ఉంచిన కట్టకు ప్రమాదం పొంచి ఉన్న తీరు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నది. మండలంలోని బ్రాహ్మణపల్లి శివారులో ఉన్న బ్రాహ్మణపల్లి కుంటకు చెందిన ఎగువ తూము మూసుకుపోయి మూడేళ్లుగా ఆ తూము ద్వారా నీటి పారకం నిలిచిపోగా మొన్నటి వరకు దాని మరమ్మతుల గురించి పట్టించుకోలేదు. ఇటీవల కొన్ని చెరువులకు మరమ్మతఉల పనులు మంజూరు కాగా బ్రాహ్మణపల్లి కుంటకు చెందిన రెండు తూముల మరమ్మతు గురించి రూ.5 లక్షల పైచిలుకు నిధులు మంజూరు కాగా వర్క్ టెండర్లు కూడా పూర్తయ్యాయి. సదరు కాంట్రాక్టర్ తరపున పనులు చేసేందుకు ముందుకొచ్చిన వ్యక్తి తొలుత ఎగువతూము మరమ్మతులు చేపట్టేందుకు ఉపక్రమించాడు. ఇందు కొరకు తూమ వద్ద త్వడంతో పాటు నీటి పారకానికి పైపులు వేసేందుకు కట్టను కూడా అడ్డంగా కట్ చేసిపెట్టాడు. ఆ తర్వాత ఏమైందో తెలియని పరిస్థితిలో ఆ మరుసటి రోజు నుండే పనులు నిలిచిపోయాయి. ఇది జరిగి పదిహేను రోజులు కావస్తున్నా పనుల పునరుద్దరణ దిశగా ఐబి అధికారులు చర్యలు చేపట్టలేదు. తవ్వింది తవ్వినట్టుగా అలాగే ఉండిపోయింది. వర్షాలు నెత్తిమీదికొచ్చిన తరుణంలో పనులు నిలిచిపోయి, కట్ట తెంపి ఉండడం అందోళనను కలిగించే విశయంగా మారింది. దీనిపై ఈ తూముల మరమ్మతుల పనులు పర్యవేక్షిస్తున్న గూడూరు ఐబి ఎఇ శ్రీదేవిని 'ప్రభాతవార్త' ప్రశ్నించగా మహబూబాబాద్ ప్రధాన కార్యాలయంలో ఆడిట్ జరుగుతున్న కారణంగా వారం రోజలుగా తాము బిజీగా ఉంటున్నామని చెప్పడం గమనార్హం! రెండు రోజుల్లో ఈ బిజీ అయిపోతుందని, ఆ తర్వాత కుంటకట్ట పనుల విశయం చూస్తామని ఎఇ తెలిపారు. పనులు మొదలు పెట్టిన వ్యక్తి మధ్యలో నిలిపివేసినందున ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. సాధారణంగా కట్టకు చిన్నపాటి రంద్రం ఏర్పడితేనే అప్రమత్తమై వెంటనే దానికి మరమ్మతులు చేసే పరిస్థితిలో తూము మరమ్మతుల కోసం కట్టను తెంపి పెట్టి 15 రోజులవతున్నా పట్టించుకోని తీరుపై అధికారులే సమాధానం చెప్పాలి. ఇదిలా ఉండగా పనుల పేమేంట్స్‌కు సంబంధించి అధికారుల నుండి స్పష్టమైన హామీ లేకపోవడం వల్లనే తాను ప్రారంభించిన పనిని నిలిపివేయాల్సి వచ్చిందని పనులు చేపట్టిన స్థానిక యువకుడు తెలపడం గమనార్హం! ఏదిఏమైనా అర్థాంతరంగా నిలిచిపోయిన పనులు వెంటనే పూర్తి చేయించి కట్టకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట

భూపాలపల్లి, జూన్ 27, ప్రభాతవార్త

రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలంబాట కార్యక్రమాన్ని చేపడుతున్నామని భూపాలపల్లి సర్కిల్ సేఫ్టీ ఆఫీసర్, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ టి వెంకటేశం తెలిపారు. ఇందులో వంగిన పోల్ లను , లూజ్ లైన్ లను సరిచేస్తున్నామని, మధ్య స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు . తీగల మధ్య అవసరం ఉన్న చోట స్పేసర్స్ పెడుతున్నామని తెలిపారు . ఇప్పటివరకు పొలంబాట కార్యక్రమం ద్వారా వంగిన పోల్ లు 145 , లూజ్ లైన్లు 73, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు 33, మార్చినామని తెలిపినారు . రైతులకు మరింత మెరుగైన , నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, వారి సమస్యల పరిష్కార ద్యేయంగా పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు . రైతులకు విద్యుత్ ప్రమాదల పట్ల అవగహన కల్పిస్తున్నామని అన్నారు . విద్యుత్ పట్ల జాగ్రత్త గా ఉండాలని ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయని తెలిపారు . అలాగే దీనితో పాటుగా విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా మెరుగైన సరఫరా అందించడానికి వ్యవసాయ పంపుసెట్లకు కెపాసిటర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు . కెపాసిటర్లు పెట్టుకోవడం వలన మోటార్ల జీవిత కాలం పెరుగుతుందని , లో వోల్టేజి సమస్య ఉండదని అన్నారు . కెపాసిటర్లు అమర్చడం వలన రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ మెరుగు పడి ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు. ఒకవేళ ట్రాన్స్ఫార్మర్లు ఫెయిల్ అయితే వ్యవసాయదారులు వెంటనే 1912 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలనీ అన్నారు . ఆ ఫిర్యాదు సమాచారం వెంటనే వెబ్ అప్లికేషన్ ద్వారా సంబంధిత అధికారి మొబైల్ యాప్ కి వెళ్తుంది . సదరు అధికారి ఆ ట్రాన్స్ఫార్మర్ ను చెక్ చేసి ఫెయిల్ అయ్యిందని నిర్ధారించుకొని వెంటనే ఫెయిల్ అయ్యిందని యాప్ లో నమోదుచేస్తే సంబంధిత ఎస్ పి ఎం షెడ్ అధికారికి ఆ సమాచారం వెళ్తుంది. ఆ తర్వాత ఎస్ పి ఎం షెడ్ అధికారి వెంటనే మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి ఆ అధికారికి ట్రాన్స్ఫార్మర్ ను తీసుకు వెళ్ళవలసిందిగా సమాచారం యాప్ లో నమోదు చేయడం తో ఆ సమాచారం వెళ్తుంది. ఆ ట్రాన్స్ఫార్మర్ ను ఫెయిల్ అయిన చోట ఏర్పాటు చేయడం తో ఫిర్యాదు చేసిన రైతుకు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మెసేజ్ వెళ్తుంది . ఇలా త్వరిత గతిన ట్రాన్స్ఫార్మర్ లను మార్చడం వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు .ఈ ప్రక్రియలో ఒక వేళ 48 గంటలు దాటి ఆలస్యం జరుగుతుందని గుర్తిస్తే పై అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరిగేటట్లు చేస్తారని అన్నారు . రైతులందరూ తప్పకుండ 1912 కి ఫోన్ చేసి తమ సమస్యను తెలపాలని కోరుతున్నారు . రైతులు, వినియోగదారులు స్వయంగా విద్యుత్ శాఖకు తెలపకుండా స్వయంగా కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, 24/7 అందుబాటులో ఉండే విద్యుత్ శాఖ సిబ్బంది ని సంప్రదించి పనులను చేసుకోవాలని కోరుతున్నారు .

## నేరాలు-దారుణాలు

## ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

దుగ్గొండి, జూన్ 27, ప్రభాతవార్త



ముదిరాజ్‌లు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని శాసన మండలి డిప్యూటి చైర్మన్ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు డా.బండ ప్రకాష్ అన్నారు. మండలంలోని గిర్నిబావి వందన గార్డెన్‌లో శుక్రవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభలో ముదిరాజ్‌లు ఎక్కువగా ఉన్నారన్నారు. మత్స్యకారులు గ్రామాల్లో చేయి చేయి కలిపి ఏకం కావాలన్నారు. రాభోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముదిరాజ్‌లు ఐక్యమత్యంగా ఉండి గెలుపుకోసం అందరు ఏకం కావాలన్నారు. ముదిరాజ్‌లకు సంపూర్ణ సహకారం అందేలా కృషి చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో ముదిరాజ్ బిడ్డ ఒక తాటిపైకి వచ్చి గెలుపు కోసం అహర్నిషలు కృషి చేయాలన్నారు. ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలన్నారు. మత్స్యకారులు ఆర్ధకంగా అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. నియోజకవర్గంలో రెండు జడ్పిటిసిలు, రెండు ఎంపిపి స్థానాలను కేటాయించాలన్నారు. మత్స్యకారుల కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. మహిళలు రాజకీయంగా ఎదిగి మహిళల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిళి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్‌ముదిరాజ్, ఎన్ఆర్ఐ సెల్ రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు గోనెల రవీందర్ ముదిరాజ్, జిల్లా ఛీఫ్ ప్రమోటర్ మత్స్యశాఖ వరంగల్ సొప్పరి సోమయ్య, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు బుస్స మల్లేషం, గౌరవ అధ్యక్షులు జినుకల కొమ్మాలు, జిల్లా మహిళా అధ్యక్షులు గోనెల పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం, గుంటుక సోమయ్య, పోలు అమర్, గుండ రాకేష్, ముద్రబోయిన సుధాకర్, బాలురాజు, దామ సాంబయ్య, పల్లె రమేష్, నూనె నర్సయ్య, హంస విజయరామరాజు, ముద్రబోయిన వెంకన్న, ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ కుల అభివృద్ధికి అందరు కృషి చేయాలి

నర్సంపేట, జూన్ 27, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న కురుమ కులస్తుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కురుమ సంఘం నాయకులు కోసిక శ్రీనివాసరావు కురుమ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గ్రీన్ రిసార్ట్‌లో రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గొల్ల కురుమలు, రాజకీయ నాయకులకు ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగా మాత్రమే మారారని ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టిన నాయకులు కురుమ కులస్తుల అభివృద్ధిని విస్మరిస్తున్నారన్నారు. సమస్యల సాధన కోసం కురుమ కులస్తులు ఏకం కావాలని అన్నారు. కులస్తులమందరం ఏకతాటిపైన ఉంటేనే న్యాయం జరుగుతుందని ఇందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కురుమ సంఘం నాయకులు దేవర శ్రీనివాస్‌కురుమ, చిల్లంపల్లి సురేష్‌కురుమ, మీడియా కమిటి కన్వీనర్ దొడ్డి శ్రీనివాస కురుమ, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు బుదుగొండ బిక్షపతికురుమ, డివిజన్‌గౌరవ అధ్యక్షులు కాట్ల భద్రయ్య, ఉపాధ్యక్షులు సుధాకర్, కొమ్మ కిరణ్, చీర వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి కంకల రాజు, సహాయ కార్యదర్శి కంచు రాజు, కోశాధికారి అల్లి రవి, సహాయకోశాధికారి కోరె కుమారస్వామి, ముఖ్య సలహాదారులు అమ్మ రాజేష్, అమ్మ కిరణ్‌కుమార్, పోతరాజు బాబు, కడారి రామచంద్రు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్సపొందుతు వ్యక్తి మృతి

గార్ల, జూన్27 ప్రభాతవార్త:

నడుచుకుంటు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడగా తలకు బలమైన గాయమైన వ్యక్తి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందిన విషాదసంఘటన మండలంలో జరిగింది. ఎస్సై షేక్ రియాజ్‌పాష తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి అంకన్నగూడెం గ్రామానికి చెందిన ధనసరి వెంకన్న(40) గత10 రోజుల క్రితం ఆడబిడ్డ ఇంటికి వెళ్తానని ఇల్లందు వెళ్ళిన క్రమంలో ఈనెల23న మద్యాహ్నం సమయంలో తనచెల్లి ఉన్న గ్రామంలో మద్యంమత్తులో నడుచుకుంటు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కిందపడగా తలకు బలమైన కాగా వెంటనే చికిత్స నిమిత్తం కొత్తగూడెం ఆసుపత్రికి అక్కడి నుండి ఖమ్మం, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా చికిత్స పొందుతు 26వతేది అర్ధరాత్రి మృతిచెందినట్లు మృతుడి భార్య ధనసరి సుజాత ధరఖాస్తులో పెర్కొంటు పోలీస్‌స్టేషన్‌లో అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పెర్కొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు

చెన్నారావుపేట, జూన్ 27, ప్రభాతవార్త

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరి అయ్యాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావుపేట, ఖానాపురం మండలాలను కలుపుతూ గ్రామ సమీపంలో పాఖాల వట్టెవాగుపై బ్రిడ్జి నిర్మాణం మంజూరి అయింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.18.40 లక్షలు మంజూరి అయ్యాయి. అట్టి నిర్మాణ పనులను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మండలమే కాకుండా నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి అవుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరి చేశామంటూ హడావుడి చేశారు తప్పా నిర్మాణాలు చేసిన ఆనవాళ్లు లేవన్నారు. రైతులు, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఈ ప్రాంత రైతుల కళ నెరవేరబోతుందన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో పాటు రోడ్లు సైతం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. గతంలో సైతం పాఖాల వట్టెవాగు ప్రాంతంలో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ బంకుల్లో కల్తీ పట్టించుకోని అధికారులు

నర్సంపేట, జూన్ 27, ప్రభాతవార్త




పట్టణంలోని పలు పెట్రోల్ బంకుల్లో కల్తీ జరుగుతున్నప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటీవల కాలంలో పట్టణంలో ఉన్న పెట్రోల్ బంకుల్లో వాహనదారులు పెట్రోల్ కోసం పోతే అందులో నీటిని కలిపి విక్రయిస్తున్నా రనే ఆరోపణలు ఉన్న సందర్భాలు ఉన్నాయి. తాజాగా శుక్రవారం ఉదయం ఖానాపురం వైపు వెళ్లే హెచ్‌పి పెట్రోల్ బంకులో ఓ ద్విచక్ర వాహనదారుడు పెట్రోల్ పోసుకొని కొద్ది దూరం వెళ్లడంతో వాహనం మొరాయించింది. తీరా తిరిగి బంక్ వద్దకు చేరుకొని వాహనంలోని పెట్రోల్ పోసి చూడగా అందులో సగం వరకు నీళ్లు కలిశాయి. దీంతో పెట్రోల్ బంక్ నిర్వాహకులకు, వాహనదారులకు వాగ్వివాదం జరిగింది. పెట్రోల్‌లో స్పష్టంగా నీళ్లు కనిపించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. బంకులలో నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాల్సిన అధికారులు జాడలేకపోవడంతో బంకు అధికారులు ఈ కల్తీకి పాల్పడుతున్నారని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు.




## వివరాలుతెలుసుకోకుండా అరెస్టు చేయడం బాధాకరం

**గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ కన్వీనర్ దోమల శ్రీనివాస్**

*కాటారం, జూన్ 27, ప్రభాతవార్త*



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునై టెడ్ అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆదేశాలు లేనప్పటికీ ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది కలిగియడం లేదని రాష్ట్ర యూనియన్ కన్వీనర్దోమల శ్రీనివాస్ అన్నారు. గురువారం అర్థ రాత్రి అరెస్టులు చేయడం బాధాకరమని అన్నారు. సిఐటియు యూనియన్ వాళ్ల హైదరాబాద్ లోని కమిషనర్ ముట్టడి కొరకు వెళ్తే పోలీసులు వివరాలు తెలుసుకోకుండా ముందస్తు అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. కనీసం మంచినీళ్లు, భోజనం లేకుండా వదిలి పెట్టడం బాధాకరమని అన్నారు. శ్రీనివాస్ వెంట యూనియన్ సభ్యులు మెండ మల్లిఖార్జున రావు, చిట్యాల శశికుమార్, బోర్లకుంట రవి, ఆత్కూరి రవి,కొండయ్య ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచీలు వితరణ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

*కాటారం, జూన్ 27, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చేపట్టిన కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు చేతుల మీదుగా కాటారం సబ్ డివిజన్ పరిధిలో గల ఐదు మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ బెంచీలను సిఎస్ఆర్ నిధుల ద్వారా తెప్పించి అందజేయడం జరిగిందని విద్యాశాఖ పేర్కొంది . జిల్లా కలెక్ట్ కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ , సెక్టోరియల్ అధికారి రాజగోపాల్, ఐదు మండలాల ఎంఈఓలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జిపి కార్మికుల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం

*మహముత్తారం, జూన్ 27, ప్రభాతవార్త*

జయశంకర్ జిల్లా మహాముత్తారం మండలంలోని కారోబార్లను హౌస్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని అన్నారు తీవ్రంగా ఖండిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్మిక సంఘం శుక్రవారం ప్రకటనలో పేర్కొంది.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

**పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ మోనిక**

**మర్రిపెల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**

*కాటారం, జూన్ 27, ప్రభాతవార్త*

కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బొప్పారం సబ్ సెంటర్ పరిధిలోని మర్రిపల్లి గ్రామంలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం మోనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్యఆరోగ్య శిభిరంను నిర్వహించారు. వర్షాకాలం కావడంతో గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్ష లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గునియా, కలరా లాంటి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు ప్రతి ఇంటింటికి తిరిగి డ్రైడేల ప్రాముఖ్యత గురించి తెలియజేసి గ్రామంలో డ్రైడే నిర్వహించడమైనదన్నారు. పరిసరాల పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు ధరి చేరవన్నారు. కావున ప్రజలు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరము అని తెలియగానే ఆరోగ్య కార్యకర్తలు గాని, ఆశా కార్యకర్తలు గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని సంప్రదించాలన్నారు. జ్వరానికి సంబంధించిన అన్ని రక్త పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిగా ఉచితంగా చేయబడతాయన్నారు. కావున ఇట్టి సేవలు వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ఎంఎల్ హెచ్ పి డాక్టర్ తిరుపతి రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి స్వామి, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, టీ.సమ్మయ్య, ఏఎన్ ఎం ఎం సుజాత, పంచాయతీ కార్యదర్శి శంకర్, వైద్య సిబ్బంది వెంకన్న, ఆశా కార్యకర్త సరిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల పంపిణీ

*మహాముత్తారం, జూన్ 27, ప్రభాతవార్త*



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాముత్తారం నందు గల నూతన కార్యాలయంలో రైతులకు ఎరువుల పంపిణీ చేయడం జరిగిందని పి ఎ సి ఎస్ చైర్మన్ సోమశాంతకుమార్ శుక్రవారం తెలిపారు . ఈ సందర్భంగా చైర్మన్ సోమ శాంతకుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఎరువుల ప్రక్రియలో భాగంగా నూతన గోదాములో ఎరువులను నిల్వ ఉంచి సకాలంలో రైతులకు ఎరువులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఎంత అందిస్తే అంత మేరకు రైతులకు సకాలంలో ఎరువులను అందించడం జరుగుతుందని సూచించారు. సంఘ చైర్మన్ సోమశాంతకుమార్ , తహశీల్దార్ శ్రీనివాస్ , మండల వ్యవసాయ అధికారి గడ్డం అనూష , వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, డైరెక్టర్లు చిన్న రాజయ్య, సుజాత, సమ్మక్క, కంపె రాజయ్య సీఈఓ మార్క శ్రీధర్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*నెక్కొండ, జూన్ 27, ప్రభాతవార్త*

పట్టణంలోని నందమూరినగర్ కాలనీకి చెందిన కనకం ఎలీషా ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసి భూమిపూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పంచాయతీ ఈవో సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారావు, శిరీష, రాము, కనకం, రాజేంద్రప్రసాద్, కనకం పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.



# మల్హార్ మండలాభివృద్ధికి నిరంతర కృషి

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ**

**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

*మల్హార్ రావు, జూన్ 27, ప్రభాతవార్త*

భూపాలపల్లి నుండి పెద్దతుండ్ల వరకు 4 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మించనున్న రహదారి నిర్మాణం వల్ల ప్రజలకు దూరా భారం తగ్గుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని కిషన్ రావు పల్లి నుండి భూపాలపల్లి వన్ ఇంక్లైన్ వరకు 4.70 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, తాడిచర్ల లో 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం వల్ల తాడిచర్ల, మల్లారం, తాండ్ల గ్రామాలతో పాటు మంథని నుండి జిల్లా కేంద్రానికి వెళ్ళడానికి 23 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ఆయన స్పష్టం చేశారు. రహదారి నిర్మాణానికి అటవీ అనుమతులు రావడం చాలా కష్టంతో కూడుకున్నప్పటికి ప్రభుత్వ చొరవ,విశేష కృషి



చేసి రహదారి నిర్మాణానికి అన్ని అనుమతులు మంజూరు చేపించినట్లు తెలిపారు. ఈ రహదారిని నిర్మాణం వల్ల మండల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి దూరం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి వెళ్లడానికి చాలా దూరం తగ్గుతుందని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోగా రహదారి నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. తాడిచర్ల డేంజర్ జోన్ కు సంబంధించి భూసేకరణ చేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ప్రకటించారని ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్కు నిర్మాణం వల్ల చిన్నారులు ఆడుకోవటానికి అలాగే వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుందని అన్ని మండల కేంద్రాల్లో పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంగన్వాడీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రజలకు నిరంతరం ఉపయోగపడే పనులు చేపడుతున్నదని, ప్రజలు ఇచ్చిన అవకాశం మేర అన్ని పనులు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తాడిచెర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడిదల రాజయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహాలు రావు వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ టూర్ ప్యాకేజీ బస్సులు టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలి

*జూన్ 27 ప్రభాతవార్త హన్మకొండ,*

టౌన్ ;ఆర్టీసీ టూర్ ప్యాకేజీ లో భాగంగా బోగత జలపాతానికి రెండు బస్సులు బయలుదేరాయి. శుక్రవారం ఉదయం ఐదు గంటలకు హనుమకొండ బస్టాండ్ లో డిప్యూటీ ఆర్ ఎం(ఓ) కేశరాజు భాను కిరణ్ కొబ్బరికాయ కొట్టి యాత్ర బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరం సింగ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రత్యేక యాత్ర ప్రదేశాలను చూడాలనుకునే వారికి ఆర్టీసీ టూర్ ప్యాకేజీని ప్రకటించినట్లు తెలిపారు. నాగార్జునసాగర్, బోగత జలపాతం, శ్రీశైలం, పాండవుల గుట్టలు, కాళేశ్వరం దేవాలయం, కాళేశ్వరం ప్రాజెక్టు, వేములవాడ, కొండగట్టు, కానిపాకం, అరుణాచలం, జోగులాంబ ప్రదేశాలకు ఈ టూర్ ప్యాకేజీ ఉంటుందన్నారు. ఎక్స్ ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులను ఇవ్వడం జరుగుతుందని, ఈ ప్రాంతాలే



కాకుండా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, విద్యాసంస్థలవారు విహారయాత్రలకు పోవాలనుకుంటే 30 మంది ఉంటే ఆ ప్రాంతాలకు బస్సులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు 8977781103, 9493882464, 9573090136 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పోలీసుల మాటలకు అర్థాలే వేరులే

*( పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో ప్రజలకు ఆటంకం కలిగించే ఎలాంటి వారే వాటినైనా తొలగిస్తామని ప్రకటించడం పట్ల జనం ఆనందం వ్యక్తం చేశారు. ఆ ప్రకటన ఎలాంటిదంటే పోలీసుల మాటలకు అర్థాలే వేరు అన్న చందంగా ప్రజలు అభివర్ణిస్తున్నారు. పరకాల పట్టణ ప్రధాన రహదారుల్లో దౌర్జన్యంగా కబ్జా చేసిన స్థలాల్లో అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఆ వ్యాపారుల కారణంగా ప్రధాన రహదారుల్లో దుకాణాల ముందు వాహనాలు నిలుపడానికి (పార్కింగ్)కు స్థలంలో సదరు కస్టమర్లు రోడ్డు మీదనే వాహనాలు నిలిపి తమకు కావాల్సిన సరుకులు ఖరీదు చేసుకునే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రధానంగా ఈ సమస్యపై దృష్టి సారించాల్సింది ఆర్ అండ్ బి అధికారులు. తదుపరి ట్రాఫిక్ జామ్ లేకుండా కాకుండా నివారణ చర్యలు చేపట్టాల్సింది పోలీసు వ్యవస్థ. చివరివంతుగా పురపాలక సంఘం పాలకులు సైతం బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుమీద చిరు వ్యాపారం చేసే వద్ద ఖరీదుకు వెళ్లిన కించపరిచే విధంగా మాట్లాడడం వారికి ఆనవాయితీ. ఇటీవల బస్ స్టేషన్ చౌరస్తా సమీపంలో ఇద్దరు వ్యాపారులు గొడవపడి చెప్పులతో కొట్టుకుని పోలీస్ స్టేషన్ గడప తొక్కారు. అయినా చర్యలు శూన్యమని జనం విడ్డూరంగా చెప్పుకుంటున్నారు. దాని మూలాలను కనుగొని అరికట్టాల్సిన అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో ఆ చిరు వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఒక దశలో వారి కోసం పశువుల సంతస్థలంలో వ్యాపారం కొనసాగించాలని తరలించడం కూడా జరిగింది. రాజకీయ పలుకుబడితో ఎలాస్టిక్ లా ఎక్కడినుంచి వచ్చారో అక్కడే అడ్డా ఏర్పాటు చేసుకోవడం పాలకుల పనితీరుకు నిదర్శనం. ప్రజానీకానికి ఆటంకం కలిగించే ఎలాంటి వాటినైనా, వ్యక్తులనైనా వదిలే ప్రసక్తి లేదని ఓ పోలీసు ఉన్నతాధికారి సమాధాన పరచడం గమనార్హం. ఆ చర్యలు ఏనాటికి మొదలవుతాయో అని జనం సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

## కేయూ పాలకమండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధంనికి నాయకులు యత్నం

పోలీసులుజూన్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఇంటిగ్రేటెడ్ స్కూలుకు కేటాయించిన 15 ఎకరాల భూమి ఆమోదాన్ని వెనక్కి తీసుకుపోతే కేయూ పాలకమండలి సభ్యులకు సరైన బుద్ధి చెప్తామని పిడిఎస్యు విద్యార్థి సంఘం హెచ్చరించింది.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవన్ ముందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కేయూ పాలక మండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధం కి యత్నం చేయగా కేయు పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ భూములను యంగ్ ఇండియా



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి ఇవ్వకూడదని ఇప్పటికే యూనివర్సిటీ భూములు కబ్జాలకు గురైనయి అని విద్యార్థులు హాస్టల్ లో ఒక రూమ్ లో నలుగురు నుండి ఐదుగురు ఇబ్బంది పడుతూ ఉంటున్నారని వీరికి నూతన బిల్డింగు కట్టవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రాజేష్, వంశీ, కేశవ, అశోక్, రామ్, సూర్య, నరసింహ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతపై అధికారులు తనిఖీలు నిర్వహించాలి

*ప్రభాత వార్తా సుబేదారి:*

రహదారుల భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్ అండ్ బి, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రతపై రోడ్లు, భవనాలు, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సంబంధిత శాఖలు రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో రద్దీ



ప్రాంతాలు, ప్రమాదకర ప్రాంతాలు, క్రిటికల్ జంక్షన్స్ లను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవేస్ ఈఈ మనోహర్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి

*శాయంపేట,జూన్ 27(ప్రభాతవార్త)*

ప్రభుత్వ భూములను సాగుచేస్తూ జీవనం సాగిస్తున్న నిరుపేదలకు " పట్టాలు " పంపిణీ చేయాలని గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నాల సమ్మయ్య,మార్క వెంకటయ్య,కార్యదర్శి మొగిలిచర్ల వీరస్వామి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మోసం చేసిందని, ప్రభుత్వ భూములను దున్నుకుంటున్న ప్రతి పేదవాడికి పట్టాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములపై దళారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్ను వేసి అక్రమ పట్టాలు పొంది భూములను కాజేస్తున్నారని వెల్లడించారు. మండలంలో పలుచోట్ల పేదలు ప్రభుత్వ భూములను సాగులోకి తీసుకొచ్చి జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఇకనైనా నిరుపేదలు సాగు చేస్తున్న జీవనోపాధిగా ఉన్న రైతులను భూములను గుర్తించి భూ భారతి ద్వారా పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే స్థానిక పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం భూపాలపల్లి జిల్లా కార్యదర్శి సిరిపెల్లి రాజయ్య,నాయకులు సంఘాల కోటేశ్వర్ పాల్గొన్నారు.






## అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటిక పట్టివేత

*జూన్ 27, ప్రభాతవార్త,*



హన్మకొండ టౌన్ :గుడుంబా తయారీకి ఉపయోగపడే నల్ల బెల్లం పటికను అక్రమంగా మహారాష్ట్ర నుండి తరలిస్తున్న వ్యక్తిని హనుమకొండ బస్టాండ్ లో అదుపులోకి తీసుకొవడం జరిగింది అని అనుమకొండ శ్రీ మత్స శివకుమార్ అన్నారు. గూడూరు మండలం ఇప్పల తండాకు చెందిన ధరావత్ లచ్చిరామ్ అనే అతను అక్రమంగా గుడుంబా తయారు చేస్తూ తన ఊర్లో అమ్ముతున్నాడు, అదే క్రమంలో శుక్రవారం మహారాష్ట్ర నుండి పదివేల రూపాయల విలువ గల నల్ల బెల్లం మరియు పట్టికను తరలిస్తుండగా హనుమకొండ పోలీస్ బృందం పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని అన్నారు. ఇతని పట్టుకున్న ఏఎస్ఐ రఘునారెడ్డి, కానిస్టేబుల్ కరుణాకర్ ని సిఐ అభినందించారు.

## జి.పి కార్మికులు ముందస్తు అరెస్ట్

*శాయంపేట, జూన్ 27, (ప్రభాతవార్త)*

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాదులో నిర్వహిస్తున్న బహిరంగ సభకు తరలి వెళ్తున్న జిపి కార్మికులను శాయంపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేసారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాదు బహిరంగ సభకు వెళుతున్న మమ్మల్ని అరెస్టు చేయడం సరికాదని శాయంపేట మండల గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ఫోరం అధ్యక్షుడు పెంబర్తి రాజు అన్నారు.గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ, ప్రతి నెల 25 వేల గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యాకయ్య, మసికే చేరాలు, గడ్డమీది కరుణాకర్, బిక్షపతి, రాజు, సూర్య ప్రకాష్, భత్తుల రమేష్, బాసాని రమేష్ పాల్గొన్నారు.

## ప్రవేటు ఎలక్ట్రికల్ బస్సుల కన్సల్టెన్సీల కార్మిక దోపిడీ అరికట్టాలి

*జూన్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:జె బి ఎం ఎలక్ట్రికల్ బస్సుల కన్సల్టెన్సీలైన శ్రీ బాలాజీ,సిల్ కాన్ కు చెందిన వారు జేబీఎం బస్సులపై పనిచేస్తున్న కార్మికుల జీతాల నుండి పి ఎఫ్ డబ్బులు రికవరీ చేసుకొని 5 నెలలుగా ఆ డబ్బును పి ఎఫ్ లో జమ చేయకుండా స్వంతానికి వాడుకోవడం అన్యాయం అని వెంటనే ఆ డబ్బును వారి పి ఎఫ్ ట్రస్ట్ లో జమ చేయాలనీ ఈదురు వెంకన్న డిమాండ్ చేసారు. గత 5 నెలల నుండి జేబీఎం బస్సులపై పనిచేసే సిబ్బంది జీతాల నుండి పి ఎఫ్ పేరుతో నెలకు 3000 రూపాయలు కట్ చేసుకొని అట్టి డబ్బులను పి ఎఫ్ లో జమచేయక పోవడాన్ని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ సంఘటన పట్ల జె బి ఎం యాజమాన్యం మరియు ఆర్టీసీ యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికుల పి ఎఫ్ డబ్బులను కాజేసిన వారి పై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి, అలాగే కార్మికుల డబ్బులను పిఎఫ్ ఖాతాలో జమ చేపించాలని లేని యెడల జి బి ఎం బస్సుల పై పనిచేసే సిబ్బంది కి మా యూనియన్ అండగా నిలిచి వారి సమస్యల కోసం పోరాటం చేస్తామని ఈదురు వెంకన్న హెచ్చరించారు. ఇప్పటికైనా ఒలేకట్రా విద్యుత్ బస్సులలో పనిచేసే కార్మికులు మీ యాజమాన్యాలకు భయపడకుండా సంఘటీతం కావాలని మీ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ములుగు ప్రజల రుణం తీర్చుకుంటాం: మంత్రి సీతక్క

### అభివృద్ధి చేయడమే మా లక్ష్యం.
### ఎంపీ బలరాం నాయక్.
### అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు మండల కేంద్రం నుండి జీవాంతరావు పల్లి గ్రామం మీదుగా గణేష్ పల్లి వరకు మూడు కోట్ల యాభై లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు విస్తరణ పనులు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను శుక్రవారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచంద్రలతో కలిసి మంత్రి సీతక్కశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో మొదటి దఫాగా ప్రతి నియోజకవర్గానికి ఐదువేల ఇండ్లను కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని, ములుగు నియోజకవర్గానికి సంబంధిత మంత్రి మరో వెయ్యి ఇండ్లను అదనంగా కేటాయించనున్నారని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు.తాము ఇచ్చిన హామీ మేరకు ములుగును మున్సిపాలిటీగా,మల్లంపల్లి గ్రామాన్ని జేడి మల్లంపల్లిగా మండలం గా



ఏర్పాటు చేశామని అన్నారు. తాము అధికారికంగా ఆమోదం పొంది ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు.తాను ఎంపీ బలరాం నాయక్ కలిసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటామని, జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ తాను గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, నేడు మంత్రి సీతక్కతో కలిసి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అక్రమాల పైన విచారణ చేపట్టాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి..

గిరిజన గ్రామపంచాయతీలను విస్మరించిన ప్రభుత్వం...

బర్లగూడెం గిరిజన గ్రామపంచాయతీకి ఇళ్ల కేటాయింపుల్లో అన్యాయం జరిగింది..

గిరిజన చట్టాలను తుంగలో తొక్కిన ప్రభుత్వం..

గిరిజన గ్రామపంచాయతీలకు ఇల్లు కేటాయించక పోతే ఉద్యమిస్తాం..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో నిరు పేదలకు చోటు లేదని ఆదివాసీ నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో భారీ అవతవకలు జరిగినట్టు నర్సింహా మూర్తి శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. బర్లగూడెం గ్రామపంచాయతీ లో వంద శాతం ఆదివాసీలు ఉన్నప్పటికీ కేవలం మూడు ఇల్లు మాత్రమే కేటాయించడం వెనుక కాంగ్రెస్ పార్టీ కుట్ర దాగి ఉందన్నారు.. గిరిజన గ్రామపంచాయతీ ల పై కాంగ్రెస్ పార్టీ కి ఎందుకంత వివక్షత చూపిస్తున్నారు అని ప్రశ్నించారు. నూగూరు, తిప్పాపురం గిరిజన గ్రామపంచాయతీ లకు ఇందిరమ్మ ఇల్లు ఒక్కటి కూడా కేటాయించక పోవడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీలు అడగలేరనే ఈ విధంగా వ్యవహారిస్తున్నారా అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పెత్తం దారి విధానాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తలకు దారదత్తం చేశారా.. అని నిలదీశారు. అసలైన పేదలకు ఇళ్ల కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగినట్టు ఆయన తెలిపారు. గిరిజన చట్టాలకు వ్యతిరేఖంగా వలస గిరిజనేతరులకు ఇళ్ల కేటాయింపులు చేయడం పట్ల ఆయన కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు . అధికారుల చేత పలుమార్లు గ్రామాల్లో సర్వేలు చేపించి, కేటాయింపులు మాత్రం కాంగ్రెస్ కార్యకర్తలకు చేశారని మండిపడ్డారు. గ్రామపంచాయతీ ల్లో కాంగ్రెస్ కార్యకర్తల తో ఇందిరమ్మ కమిటీలు వేసి పేసా చట్టాన్ని ఉల్లంఘించారని అన్నారు. రాజ్యాంగం లోని ఐదో షెడ్యూల్ పేరా 5 (19) ప్రకారం వలస గిరిజనేతరులకు గిరిజన ప్రాంతం లో ఇల్లు కేటాయించడం రాజ్యాంగ వ్యతిరేఖ చర్య అన్నారు. ఆదివాసీలు ఏజెన్సీ లో ఎవరి హక్కులను కాలరాయడం లేదన్నారు. సామాజిక వర్గాల వారీగా రాజ్యాంగ బద్దంగా ఎవరి వాటాలు వారికీ విభజించ బద్దాయని వివరించారు. గిరిజన ప్రాంతం లో గిరిజన ఉప ప్రణాళిక నిధులను వలస గిరిజనేతరులకు ఖర్చు చేయడం



సరికాదన్నారు . ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేసి పేసా కమిటీల ద్వారా గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించాలని అన్నారు. బర్లగూడెం, తిప్పాపురం, నూగూరు గిరిజన గ్రామపంచాయతీ లకు తక్షణమే ఇళ్ల కేటాయింపులు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిగతా గ్రామపంచాయతీ ల్లో, ముప్పై నలభై ఇల్లు కేటాయించినట్లు తెలిపారు. షెడ్యూల్ చట్టాలను ఉల్లంఘించి, గిరిజన ఉప ప్రణాళిక నిధులను దుర్వినియోగం చేసిన రాష్ట్ర ప్రభుత్వం పై రాష్ట్ర న్యాయస్థానం లో త్వరలోనే కేసు వేయనున్నట్లు ఆయన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు..

# ములుగు వార్త

## ములుగు జిల్లా మెడికల్ ఎన్నికల్లో వెంకటాపురం వాసి

**వెంకటపురం టౌన్ ప్రభాతవార్త :**



ములుగు జిల్లా మెడికల్ షాప్ యూనియన్ ఎన్నికల లో, వెంకటాపురం నుండి, సత్యదేవ మెడికల్ యజమాని అయిన, బచ్చు. పూర్ణ చందర్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నిక అయ్యారు. వెంకటాపురం మండలం నుండి జిల్లా యూనియన్ కి ఎన్నిక కాబడిన మొదటి వ్యక్తి గా రికార్డు సృష్టించినారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గా,ఎన్నికైన బచ్చు పూర్ణచంద్రరావు ని, వెంకటాపురం యూనియన్ తరుపున, ఆర్కే మెడికల్స్ రామకృష్ణ, ఆంజనేయ మెడికల్స్ దామోదర్, పార్వతి మెడికల్ రమేష్, శ్రీరామ మెడికల్స్ రాంకుమార్, అంకాల పరమేశ్వర మెడికల్స్ అంకారావు, ఎస్సార్ మెడికల్స్ శ్రీనివాస్, చరిత మెడికల్స్ రామ్మూర్తి, శ్రీనిధి మెడికల్ రాంబాబు, సాయి లీల మెడికల్స్ జయసింహ తదితరులు అభినందించారు.

## ములుగు పెట్రోల్ బంకులో మహిళల సేవలు

### బైక్, డీజిల్ ఇంజన్ ఆయిల్ కొనుగోలు పై లీటర్ పెట్రోల్, డీజిల్ ఉచితం

### పెట్రోల్ బంక్ మేనేజర్ భానుచంద్




**ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో హెచ్. పీ పెట్రోల్ బంక్ ప్రారంభమైంది. ఈ పెట్రోల్ బంక్ లో ప్రధానంగా మహిళలను నియమించుకొని వారి సేవలు వినియోగించుకుంటున్నారు. హెచ్ పి ద్వారా చెల్లింపులపై రెండు శాతం క్యాష్ బ్యాక్ ఇవ్వనున్నారు. అలాగే బైక్ ఇంజన్ ఆయిల్, డీజిల్ ఇంజిన్ ఆయిల్ కొనుగోలు చేసిన ప్రతి ఖాతాదారునికి ఒక లీటర్ పెట్రోల్ ఉచితంగా ఇవ్వనున్నారు. ములుగు దాని పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఇంధనము ఆధునిక సదుపాయాలు, విశ్వసనీయ సేవలు అందించడమే తమ లక్ష్యమని పెట్రోల్ బంకు మేనేజర్ భాను చందు ప్రభాతవార్తకు వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు సత్తా చాటాలి

### ముదిరాజులు ఐక్యతతో ఉండాలి
### ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**ములుగు, జూన్ 27, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ముదిరాజులు పోటీలో నిలబడి తమ సత్తా చాటాలని ముదిరాజు మహాసభ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావ్నేశ జరగగా ములుగు జిల్లా నుండి ముఖ్య నాయకులు హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ములుగు జిల్లా అధ్యక్షులు ఏర్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కళాలి అనిల్, మరియు జిల్లా నాయకులు, వెంకటాపూర్ మాజీ సర్పంచులు అశోక్ ముదిరాజ్, యాదగిరి ముదిరాజు, ప్రధాన కార్యదర్శి రెడ్డి గణపతి, బిక్షపతి ముదిరాజ్, సారయ్య ముదిరాజ్ మరియు జిల్లా ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్

రాయపర్తి ప్రభాతవార్త జూన్ 27 వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి. .గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంగాల మణెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి...మరియువశపాక నర్సయ్య ఇటీవల అనారోగ్యం తో గాయపడి హాస్పిటల్ లో చికిత్స తీసుకోని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించిన.... రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగును తిరిగి అప్పగించిన సుబేదారి పోలీస్ సిబ్బంది

**ప్రభాత వార్తా సుబేదారి:**

హనుమకొండలోని గోపాలపూర్ కి చెందిన అమ్మద్ యూసఫ్ అలీ శుక్రవారం రోజున ఉదయం వ్యాపార నిమిత్తం హైదరాబాద్ కి వెళ్లి పని ముగించుకొని తిరిగి ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి తన వెంట బ్యాగ్ తీసుకొని అందులో ట్రిమ్మర్స్ (సెలూన్ ) షాప్ కు చెందినవి. టాక్సీ కార్ లో హనుమకొండ కు బయలుదేరి వస్తుండగా సాయంత్రం 6 గంటలకు నక్కలగుట్టలోని గిలీది చేరుకోగానే తన వెంట తెచ్చుకున్న బ్యాగు కనిపించకపోయేసరికి వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లీ. రంజిత్ కుమార్ కి ఫిర్యాదు చేయగా సీసీ కెమెరాల టెక్నీషియన్ అయినా పవన్ కుమార్ వెంటనే స్పందించి సీసీ కెమెరాలు సహాయంతో పోగొట్టుకున్న బ్యాగులో సుమారు 1,50,000 విలువగల ట్రిమ్మర్స్ ఉండగా వెతికి యూసఫ్ ఆలీకి అప్పగించినది.

# కాంగ్రెస్ పార్టీ తోనే పేదవాని కల సాకారం



మంత్రి సీతక్క.



**మంగపేట జూన్ 27, ప్రభాత వార్త.** గత పది ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు ఇవ్వలేదు కనుకనే ఇప్పుడు ఆ నాయకులకు కష్టంగా మారిందని మంత్రి సీతక్క ఎద్దేవ చేశారు. మంగపేట మండలంలో సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో 6 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ విడుదల వారీగా సంక్షేమ పథకాలు అందిస్తామని సొంతింటి పేదోని కలను నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అక్కినేపల్లి మల్లారం, ఎస్టీ కాలనీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు కేశవపురం గ్రామానికి 2 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు 2.42 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి అదే గ్రామం లో వివేక ఏ ఆఫ్ పీ ఓ వికాస్ అగ్రి ఫౌండేషన్ నరేష్ , నాసిరెడ్డి సంబశివారెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత విత్తనాల పంపిణీ కార్యక్రమం హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం.మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ టీ యస్ దివాకర, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్,గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, లతో పాటుగా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండపర్తికి కొండంత వెలుగు నిచ్చేపనులు

గవర్నర్ యాదిలో కొండపర్తి అభివృద్ధికి పయనం

కోట్లనిధులతో అన్నిహంగుల బంగారు బాటలు,

గవర్నర్, సీతక్క చిత్రపటాలకు గ్రామస్తులు పాలాభిషేకం,





**తాడ్వాయి ప్రభాతవార్త (జూన్ 27 )** అడవిలో ఉన్నటువంటి గిరిజనులకు కొండంతా వెలుగునిచ్చే పనులు చేపట్టారు. ములుగుజిల్లాలోని తాడ్వాయి మండల కేంద్రానికి కూతవేటులో ఉన్నకొండపర్తిపై మంత్రి సీతక్కదృష్టిపెట్టారు. ఏకంగా రాష్టగవర్నర్ జిష్ణదేవ్ వర్మయాదిలో పడింది. కోట్ల నిధులను వెచ్చింది అభివృద్ధికి ప్రగతిభాటలు వేయించారు. ఈక్రమంలోనె కొండపర్తి గ్రామస్తులు రాష్టగవర్నర్, మంత్రిసీతక్క ప్లెక్సీ(చిత్రపటా)లను గ్రామంలో ఏర్పాటుచేశారు. గ్రామపెద్దలు, మేడారం మాజీట్రస్టుబోర్డు చైర్మేన్ ఆర్రెం లచ్చుపటేల్,,ఇర్పసీతారాములు ,కల్తి శ్రీనుమహిళాసంఘాలు ఆద్వర్యంలో ఈ ఇద్దరు ప్రముఖల ప్లీక్సీలకు పాలతో అభిషేఖం చేశారు. ఈసంద ర్బంగా పెద్దలు, మాట్లాడుతు మండలకేంద్రానికి కూతవేటులో ఉన్నప్పటికి పూర్వకాలం స్వాతంత్రం వచ్చినప్పటినుంచి ఇప్పటికి ఏ అధికారులు, ఏప్రభుత్వం గాని కొండపర్తిని పట్టించుకోలేదన్నారు. మంత్రిసీతక్క రాష్టగవర్నర్ చేపట్టిన పనులతో ఈగ్రామం ఓవెలుగు వెలుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఇద్దరుప్రముఖుల వలన ఏన్నోరకాల అభివృద్ధి పనులు చేపట్టి ఇక్కడసమస్యలు లేకుండా చేయడం మాగ్రామం అదృష్టం అన్నారు. వ్యవసాయానికి సోలార్ దీపాలతో బోర్లు ఏర్పాటు, రెండుపంటలు సాగుకు వీలు కలిగిందన్నారు. కోటిన్నరతో బీటిరోడ్డు మహిళాసంఘాలకు స్వయం ఉపాదిపనులు కల్పించి పోరుగూదేశాల స్వశ్చందసంస్థ ప్రతినిదులతో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఐటిడి ఏ ఆద్వర్యంలో ఇక్కడచేపట్టిన పనులు చేస్తున్నారన్నారు. ఇంటిల్లిపాదికి ఇండ్లునిర్మించడమే కాకుండా రైతులకు కమ్యునిటి హాలును ఏర్పాటుచేయిచినట్లు తెలిపారు. మంత్రిసీతక్క, రాష్ట గవర్నర్ లకు కొండపర్తి గ్రామస్తులు రుణపడి ఉంటామన్నారు. వందలాది ఏండ్లుగా కొండపర్తి గీరిజనులు ఆకలికి అలమటించెది. పంటలుపండక కరువుతో నకనకలాడేది. మంత్రిసీతక్క చొరవతో మాగ్రామం గవర్నర్ యాదిలో పడి అభివృద్ధి దిశగా పయనించె విదంగా పనులు చేపట్టారని తెలిపారు ఈ ఇద్దరి మేలును గ్రామస్థులు వాల్లపిల్లలు ఏనాటికి మరచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.కొండపర్తి గిరిజన ప్రజలజీవితాల్లో వెలుగులు వచ్చేపనులు చేశారని ఇకనుంచి ఈగ్రామంలో సమస్యులు ఉండబోవని, గవర్నర్ సూచించినట్లు తెలపడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు, రాష్టచరిత్రలోనె అడవిలో ఉన్న ఆదివాసులకు అందలం కలిగిందన్నారు సీతక్కమేలును ప్రతీ ఇల్లుమరచిపోలేదని అన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించండి

*జూన్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కమిషనర్ ఆఫీస్ హైదరాబాదు నందు ధర్నాకు వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామ్యక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.శుక్రవారం హనుమకొండ జిల్లాలో పరకాల లో జిల్లా అధ్యక్షుడిని కమలాపురం అయినవోలు దామెర నడి కూడా తదితర మండలాలలో గ్రామపంచాయతీ కార్మికులను ఇండ్లలోకి వెళ్లి అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు ఆరు గ్యారెంటీలతో పాటు ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్యం అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అరెస్టులు చేయడమే ప్రజాస్వామ్యమా అని అనే ప్రశ్నించారు గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్కు ప్రజాస్వామ్యం విషయంలో ఎలాంటి వ్యత్యాసం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఇలాంటి అక్రమ అరెస్టులను భవిష్యత్తులో చేయకుండా చూడాలని దీనిపైన ప్రజాస్వామ్య వాదులు ప్రజా సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని చక్రపాణి పిలుపునిచ్చారు.




## జా మా మసీదు కమిటీ అధ్యక్షుడిగా అఫ్జల్ పాషా

*ఏటూరు నాగారం జూన్ 27 ప్రభాతవార్త:*



ఏటూరునాగారం జామా మసీదు నూతన కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా సయ్యద్ అఫ్జల్ పాషా ఎన్నికైనారు .శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించిన అధ్యక్షుడి ఎన్నికల్లో బరిలో సిరాజ్, అఫ్జల్ పోటీ చేయగా ఓటింగ్ నిర్వహించారు. కాగా మొత్తం 298 మంది ముస్లింలు ఓటింగ్ లో పాల్గొన్నారు. ఇందులో సిరాజ్ (129) రాగా, అఫ్జల్ కు 169 ఓట్లు రాగా. 42 ఓట్ల ఆధిక్యంతో అఫ్జల్ పా షా మసీదు కమిటీ అధ్యక్షుడిగా గెలుపొందారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు శాలువాతో సర్కరించి అభినందనలు తెలిపారు అనంతరం అఫ్జల్ మాట్లాడుతూ.. మసీదు అభివృద్ధికి, ముస్లింల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ముస్లిం సోదరులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## ముదిరాజులు స్థానిక సంస్థల్లో గెలుపొంది రాజ్యాధికారం చేపట్టాలి

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 27*

వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ విస్తృతస్థాయి సమావేశం దుగ్గొండి మండలం గిర్నిబావి వద్ద నందన గార్డెన్ లో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గౌరవ బండ ప్రకాష్ హాజరై రాష్ట్రంలో ఉన్న ముదిరాజులకు దిశా నిర్దేశం చేసినారు పార్టీలకతీతంగా రాబోయే స్థానిక సంస్థలలో మన ముదిరాజుల యొక్క బలం ఓటు ద్వారా చూపించాలని మన ముదిరాజు బిడ్డలని గెలిపించు కోవాలని అందరూ ఐక్యంగా ఉండి ఎక్కువ సీట్లు సాధించి రాష్ట్రంలో నెంబర్ వన్ స్థాయిలో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. మన ముదిరాజుల కులానికి జరుగుతున్న అన్యాయాన్ని మనము రాజకీయంగా ఎదిగి మన పరిపాల మనమే చేసుకోవాలి. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మన ముదిరాలకు జరుగుతున్న అన్యాయాన్ని బీసీ డీ నుంచి బీసీఏలోకి మార్చడం, మన రాష్ట్ర ముదిరాజులకు తెలంగాణ మత్స్యకార బంధు, ఏర్పాటు చేయడం, రాజకీయంగా మనకు సుమారుగా 20 ఎమ్మెల్యే సీట్లు గెలుపొందే ఛాన్స్ ఉంది కావున రిజర్వేషన్వరంగా ఎమ్మెల్యే సీట్లు కూడా మనకు కేటాయించాలి, ముదిరాజులు తలుచుకుంటే 40 ఎమ్మెల్యే సీట్ల వరకు గెలువచ్చని గౌరవనీయులు బండ ప్రకాష్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి, మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమన్న, ఎన్నారై సెల్ నుంచి సానబోయిన రాజ్ కుమార్, 12 మండలాల నుంచి ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు,సుమారుగా 1000 మంది సభ్యులు ఇట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినారని, గౌరవనీయులు బండ ప్రకాష్ తెలియజేశారు. ప్రతి సొసైటీ నుండి అధ్యక్షులు కార్యదర్శి అలాగే మహాసభ ముఖ్య నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు హాజరై సభను విజయవంతం చేసినారు. రాజకీయ పార్టీలు ముదిరాజులకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించకుండా తమ తడాఖా చూపెడతామని ముదిరాజ్ మహాసభ నాయకులు మాట్లాడినారు. వరంగల్ జిల్లా సమావేశం ఇది మొదటి మెట్టు అని ఇంకా ప్రతి మండలానికి ప్రతి జిల్లాకు ప్రతి గ్రామానికి విస్తరించిముదిరాజు బాగోవుల్ని ముదిరాజ్ మహాసభ చూసుకుంటుందని తెలియజేశారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తాం

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి**
**దుద్దిల్ల శ్రీధర్ బాబు**
**కాటారం ప్రభుత్వ**
**పాఠశాలలో లైబ్రరీ ప్రారంభం**

కాటారం, జూన్ 27, ప్రభాతవార్త

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించి, సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డెస్క్ బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలకు కావలసిన అవసరాలు గురించి మంత్రి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తామని



అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల బట్టలు, పుస్తకాలు, అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు మొట్టమొదటి సారిగా కాటారం మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను, ఉపాధ్యాయులను సంక్రాంతి, దసరా సెలవుల్లో హైదరాబాద్, ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలను తలదన్నేలా విద్యార్థులు విద్యను అభ్యసించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షి ంచారు. జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు ప్రతి పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు, అవసరాలు గురించి తెలుసుకొని నివేదికలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అధునాతంగా తీర్చి దిద్దడానికి సహకరించాలని ఆదేశించారు. కాటారాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపకులు కోరిన విధంగా ప్రహరీ గోడ పునర్నిర్మాణం, సైన్స్ ల్యాబ్ కెమికల్స్ ను అందిస్తామని అన్నారు. లైబ్రరీ లో పుస్తకాలు, బెంచీలు, కంప్యూటర్ లను సమకురుస్తామని మంత్రి తెలిపారు. హై స్కూల్ లలో కూడా డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించడానికి విద్యాశాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యవర్గాల ఏర్పాటు

**పార్టీ సంస్థాగత నిర్మాణంలో**
**చిత్తశుద్ధితో పనిచేయాలి..**
**కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న**
**సంక్షేమ పథకాలను ప్రజల్లోకి**
**బలంగా తీసుకువెళ్లాలి..**
**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ**
**మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
**స్థానిక ఎన్నికలవేళ నాయకులకు**
**నామినేటెడ్ పోస్టులు**
**దక్కే అవకాశం..!**

కాటారం, జూన్ 27, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్లో మండల సంస్థాగత ఎన్నికల సన్నాహాక సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జిల్లా డీసీసీ



అధ్యక్షులు, ట్రేడ్ ప్రమోషన్ కమిషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి , జిల్లా పరిశీలకులు లింగాజి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాటారం మండలనికి చెందిన మండల అధ్యక్షుల, గ్రామ శాఖ అధ్యక్షుల, నామినేటెడ్ పదవుల ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించిన మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, కూడ చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి జిల్లా పరిశీలకులు లింగాజి ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ..పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పిసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తుందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు జరగబోతున్నాయని, వేల మంది కార్యకర్తలకు పదవులు దక్కే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, పిసిసి సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటూరి మహేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మహిళా నాయకురాలు అయిత శకుంతల, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ సదస్సులో ప్రాజెక్టును ప్రదర్శించిన లక్నెపెల్లి హైస్కూల్ ఉపాధ్యాయుడు

నర్సంపేట, జూన్ 27, ప్రభాతవార్త

జాతీయ విద్య పరిశోధన శిక్షణ మండలి ఉపాధ్యాయ విద్యా విధానం అనే అంశంపై దేశ రాజదాని న్యూడిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో లక్నెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు శంకరబత్తుల సత్యం తన ప్రాజెక్టును పరిరక్షించారు. విద్యలో వినూతన పద్దతులు ప్రయోగాలు ప్రాజెక్టులు అనే అంశంపై తను రాసిన అకాడమిక్ అచ్చివ్‌మెంట్ అండ్ ప్రొఫెషియెన్సి ఇన్ లాంగ్వేజ్ అండ్ డిస్కోర్సెస్ అనే అంశంపై తన ప్రదర్శన చేశారు. విద్యార్థులకు ఆంగ్లబాష నైపుణ్యాలను, డిస్కోసెస్‌ను పెంపొందించుటకు పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26, 27న బోధన శాలకు సంబంధించిన విషయాలను



ఆయన జాతీయ స్థాయిలో విశ్లేషించారు. గతంలో 2019-20 విద్యా సంవత్సరంలో కూడా తన ప్రాజెక్టు అయిన ప్రత్యామ్నాయ బోధన పద్దతుల పరిశోధకుడు అనే అవార్డును జాతీయ విద్య పరిశోధన శిక్షణ మండలి విద్యా విభాగం నుండి అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యంను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధురి, ఉపాధ్యాయులు అభినందించారు.

# కేయూ స్నాతకోత్సవ ఏర్పాట్లకు దశ దిశా నిర్దేశం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త :



23 వ స్నాతకోత్సవానికి దశ, దిశా నిర్దేశనం చేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి", జూలై 7వ తేది (సోమవారం) జరుగు కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవానికి సంబందించిన ఏర్పాట్లను రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సమక్షంలో వివిధ కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లతో కలిసి సమీక్షించారు. స్టీరింగ్ కమిటీ ఇందులో ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య టి.మనోహర్, ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, ఆచార్య రాజేందర్ కట్ల ఉన్నారు. అదేవిధంగా సెనెట్ మీటింగ్, ప్రోటోకాల్ కమిటీలో కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, కో కన్వీనర్గా డాక్టర్ జి.మంజుల, డైస్, ఇంటీరియర్, డెకరేషన్ కమిటీ కన్వీనర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, కో-కన్వీనర్గా ఆచార్య టి. సవిత జ్యోత్స్న, గెస్ట్ సీటింగ్ కమిటీలో కన్వీనర్గా ఆచార్య వై.నరసింహరెడ్డి, కో కన్వీనర్గా డాక్టర్ కే. అయిలయ్య, గోల్డ్ మెడల్ సీటింగ్ కమిటీ కన్వీనర్ గా ఆచార్య సి.జే. శ్రీలత, డాక్టర్ ఆర్. భారవి శర్మ,సీటింగ్ కమిటీలో ఆచార్య జి.షమిత, డాక్టర్ కే. మమత, హాస్పిటాలిటీ కమిటీ కన్వీనర్గా ఆచార్య వై.వెంకయ్య, కో-కన్వీనర్గా డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్, ప్రెస్, పబ్లిక్ రిలేషన్స్ కమిటీ కన్వీనర్గా ఆచార్య ఎం.ఇస్తారి, కో-కన్వీనర్గా డాక్టర్ డి.రమేష్, డ్రింకింగ్ వాటర్ కమిటీ కన్వీనర్గా ఆచార్య ఈసం నారాయణ, డాక్టర్ బి.లలితకుమారి, ఎంట్రీ కమిటీ కన్వీనర్గా డాక్టర్ పి. శ్రీనివాస్, కో-కన్వీనర్గా డాక్టర్ ఈ.హరికృష్ణ, పార్కింగ్ కమిటీ కన్వీనర్గా ఆచార్య ఎన్. ప్రసాద్, కో కన్వీనర్గా డాక్టర్ వి. రాము, గోల్డ్ మెడల్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ కన్వీనర్ గా ఆచార్య పి.శ్రీనివాస రావు, డాక్టర్ ఆర్. మేఘనరావు ఉనట్టు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం వెల్లడించారు. వివిధ కమిటీల బాధ్యతలు, పనులను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల పవర్ పాయింట్ ద్వార వివరించారు.

# కేయూ పాలకమండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధాన్ని అడ్డుకున్న పోలీసులు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవన్ ముందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) ఆధ్వర్యంలో శుక్రవారం కేయూ పాలకమండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధంకు యత్నించగా కేయూ పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ భూములను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కి ఇవ్వకూడదని ఇప్పటికే యూనివర్సిటీ భూములు కబ్జాలకు గురైనవని విద్యార్థులు హాస్టల్ లో ఒక రూమ్‌లో నలుగురు నుండి ఐదుగురు ఇబ్బంది పడుతూ ఉంటున్నారని, వీరికి నూతన బిల్డింగు కట్టవలసి ఉంటుందని, బీటెక్ గర్ల్స్ కాలేజీకి సొంత బిల్డింగ్ లేదని, వారికి కొత్త బిల్డింగ్ కట్టాలని, రానున్న కాలంలో కొత్త కోర్సులు వస్తే నూతన బిల్డింగ్ కట్టవలసిన అవసరం ఉంటుందని, ఇతర అవసరాల కోసం యూనివర్సిటీ భూమి కేటాయించితే మరి రానున్న కాలంలో యూనివర్సిటీ విద్యార్థులకు కొత్త బిల్డింగులు కట్టడానికి భూములు ఉండవన్నారు. కాకతీయ యూనివర్సిటీ చట్టాల ప్రకారం యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ అవసరాలకు కేటాయించాలని చెపుతున్నా ఈ పాలక మండలి సభ్యులు రాజకీయ నాయకుల అతీతంగా ఉంటూ ఇతర అవసరాల కొరకు కేటాయించడం సరైన చర్య కాదని, తక్షణమే వారు 15ఎకరాల భూమి కేటాయించిన ఆమోదాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల యూనివర్సిటీలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రాజేష్, వంశీ, కేశవ, అశోక్, రామ్, సూర్య, నరసింహ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని..**

**31 డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే నాయిని , స్థానిక కార్పొరేటర్**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



గ్రేటర్ వరంగల్ అదర పరిధిలోని పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ స్థానిక కార్పొరేటర్ మామిండ్ల గార్లతో కలిసి 31 వ డివిజన్ హంటర్ రోడ్డులో.. వాసవి కాలనీ మరియు గాయత్రి కాలనీ లలో రూ.90 లక్షలతో నూతన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు. శంకుస్థాపన చేశారు.తొలుత ఎస్సీ కాలనీలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపనచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల చేతుల్లో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.గతంలో కూడా ఎన్నికల ముందు,ఎన్నికల తరువాత పర్యటించిన క్రమంలో నా దృష్టికి వచ్చిన అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైనేజీ,విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా ముందుకు వెళ్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సకాలంలో పనులను ప్రారంభించుకోవాలని సూచించారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టడుగు వర్గాలకు అండగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ,డిప్యూటీ కమిషన్ రవీందర్ నిని రవికుమార్ హౌసింగ్ శి సిద్ధార్థ నాయక్ ఏ ఇ నవ్య వార్డు ఆఫీసర్ లోకనాదం డివిజన్ అధ్యక్షుడు సురేందర్ నాయిని లక్ష్మణ్ బంక సంపత్ యాదవ్ , సత్తు రమేష్,కృష్ణ,తాళ్లపల్లి రాజు,పిండి రమేష్ యాదవ్, మరియు నాయకులు యూత్ నాయకులు మునిసిపల్ అధికారులు స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్గనైజ్డ్ క్రైమ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఇన్ఫార్మర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి**

**పాత కొత్త నేరాల పై అవగాహన పెంచుకోవాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైం జూన్ 27 ప్రభాతవార్త



ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని పోలీసులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం తొలి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకుని టాస్క్ ఫోర్స్ అధికారుల విధులు నేరగాళ్ళ వివరాలు మొదలైన సమాచారంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చట్టావ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబంధించి మూలలకు వెళ్ళి నేరస్తులను పట్టుకోవాలని, తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడుతామని నేరస్థులకు భయం కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసులపై నమ్మకం, గౌరవాన్ని పెంపొందించాలని అన్నారు. టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

## వన మహోత్సవానికి సిద్ధం చేయండి

**మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**ఉద్యానవన విభాగ అధికారులతో సమీక్షించిన మేయర్**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో నిర్వహించే వనమహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్స్ ఛాంబర్ లో ఉద్యానవనాల విభాగం అధికారులతో వన మహోత్సవంలో మొక్కలను సిద్ధం చేయడంపై సమీక్షి ంచారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వచ్చే వనమహోత్సవంలో బల్దియా పరిధిలో 15.50 లక్షల మొక్కలు నాటి లక్ష్యాన్ని సాధించుటకు ఉన్న 12 పలు రకాలైన మొక్కలతోపాటు చామంతి గులాబీ పండ్ల మొక్కలు,హోం స్టేడ్ మొక్కలను కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని, అందుకు కావలసిన టెండర్ ప్రక్రియ త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమాల అమలులో భాగంగా నియోజకవర్గాలలో పార్కులను గుర్తించాలన్నారు. బల్దియా పరిధిలోని నియోజకవర్గానికి రెండు ప్రాంతాలలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు గుర్తించాలన్నారు. అదేవిధంగా నాగమయ్య కుంట ప్రాంతాన్ని ఫెన్సింగ్ చేసి వివిధ రకాల మొక్కలతో అలంకారంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ సమావేశంలో ఉద్యానవన అధికారులు రమేష్ , లక్ష్మారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు అర్హులకే ఇవ్వాలి: బిజెపి

**ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా**

భీమదేవరపల్లి జూన్ 27 ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇల్లు అర్హులకే ఇవ్వాలని బిజెపి కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన అనంతరం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీరామోజ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నిహితులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లపై పలుమార్లు ఎంపీడీవోనుకలిసినన కాంగ్రెస్ నాయకులు చెబితేనే కలెక్టర్ మంజూరు చేస్తుందని వంగ్య సమాధానాలు చెబుతున్నారని వెంటనే ఎంపీడీవోను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పృథ్వీరాజ్ అంబీర్ కవిత సదానందం దొంగల వేణు బొజ్జ పూరి పృథ్వీరాజ్ ప్రదీప్ రెడ్డి రాణా ప్రతాప్ సాయి వంశీ మల్లారెడ్డి మహేష్ కరుణాకర్ సంపత్ రాజేందర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## టిటిపిఓసి 2025 లో పాల్గొన్న ప్రెప్ఇన్స్టా

వరంగల్ బ్యూరో జూన్ 27, ప్రభాత వార్త:



భారతదేశంలోని ప్రముఖ ప్లేస్‌మెంట్ ప్రిపరేషన్ మరియు నైపుణ్యాభివృద్ధి వేదిక అయిన ప్రెప్ఇన్స్టా, జూన్ 6 మరియు 7 తేదీల్లో షాద్నగర్‌లోని పద్మజా పామ్ గ్రూవ్ రిసార్ట్‌లో జరిగిన కెరీర్ నెక్సస్ 2025లో హాజరైనది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ కన్సోర్షియం (టిటిపిఓసి) ఏర్పాటు చేసింది. రెండు రోజుల పాటు సాగిన ఈ సదస్సు విద్యా సంస్థలు మరియు కార్పొరేట్ నియామకదారుల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి ప్రధాన వేదికగా నిలిచింది. దేశవ్యాప్తంగా వందలాదిమంది టీపీఓలు, హెచ్ ఆర్ అధిపతులు, ఎడ్టెక్ నేతలు మరియు పాలసీ మేకర్లు పాల్గొని, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు మరియు నైపుణ్యాభివృద్ధి భవిష్యత్తును పునర్నిర్వచించాలనే లక్ష ్యంతో చర్చించారు. ఈ చర్చల కేంద్రబిందువుగా, విద్యా శిక్షణ మరియు పరిశ్రమ అవసరాల మధ్య పెరుగుతున్న అంతరాన్ని పరిగణించడమే జరిగింది. దీన్ని ప్రెప్ఇన్స్టా తన సాంకేతిక ఆధారిత, ఫలితాల కేంద్రిత పరిష్కారాల ద్వారా ఎప్పటినుంచో పరిష్కరించే పనిలో ఉంది. ప్రెప్ఇన్స్టా సీనియర్ డైరెక్టర్ మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ, "భారతదేశంలో ప్లేస్‌మెంట్ లాండ్‌స్కేప్ వేగంగా మారుతోంది. ప్రతి సంవత్సరం లక్షలాది మంది గ్రాడ్యుయేట్లు తయారవుతున్నా, పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా ఉద్యోగానికి సిద్ధంగా ఉండే వారి శాతం చాలా తక్కువగా ఉంది. ఈ అంతరాన్ని తగ్గించాలంటే, టిపిఓ లు మరియు కంపెనీ హెచ్ఆర్ లు కలిసి పని చేయాలి. శిక్షణ, అంచనా, నియామకం అన్నీ ఒకే వేదికపై కలిసేలా ప్లాట్‌ఫారాలు నిర్మించాలి. ఇది విద్యార్థుల విజయాన్ని పటిష్టంగా మద్దతిచ్చే ప్లేస్‌మెంట్ పద్ధతుల తరం కావాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చించిన ముఖ్య సమస్యలు ఈ విధంగా ఉన్నాయి. క్యాంపస్ శిక్షణలో ప్రమాణాల లోపం, పాత విధానాల ఆధారంగా ప్లేస్‌మెంట్ ట్రాకింగ్, టీపీఓ లు మరియు నియామకదారుల మధ్య తక్కువ కమ్యూనికేషన్, టియర్ 2 టియర్ 3 కాలేజీలలో తక్కువ ప్లేస్‌మెంట్ శాతం వంటివి ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి, ప్రెప్ఇన్స్టా సహకారాత్మక, డేటా ఆధారిత దృక్పథాన్ని ప్రతిపాదించింది. దీని ద్వారా కాలేజీలు పటిష్టమైన డేటా, స్కేలబుల్ టూల్స్, మరియు బలమైన రిక్రూటర్ నెట్‌వర్క్‌ను పొందగలుగుతాయి. "ప్రెప్ఇన్స్టాలో, లక్ష ్యం ఏమిటంటే విద్యార్థి ఏ కాలేజ్‌లో చదువుతున్నా, అతనికి సరైన శిక్షణ, మార్గనిర్దేశం మరియు ఉద్యోగ అవకాశాలు అందాలి. ప్రెప్ఇన్స్టా రూపొందించిన బి2బి సాస్ ప్లాట్‌ఫారమ్ 'ఆప్టిమస్' ఇప్పటికే 250కి పైగా విద్యాసంస్థలకు మద్దతు ఇస్తోంది. శిక్షణ, అంచనా మరియు ప్రిపరేషన్ ట్రాకింగ్‌ను సమర్థంగా నిర్వహిస్తోంది. 2017లో స్థాపితమైన ప్రెప్ఇన్స్టా, నైపుణ్యాల అభివృద్ధి మరియు ప్లేస్‌మెంట్ కోసం విశ్వసనీయ వేదికగా ఎదిగింది. ఇందులో 200కి పైగా ఇండస్ట్రీఅలైన్డ్ కోర్సులు ఉన్న ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ఉంది. ఇందులో జనరేటివ్ ఏ ఐ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి హైడిమాండ్ రంగాలలో శిక్షణ అందించబడుతుంది. ప్రెప్ఇన్స్టా అభ్యసనాన్ని ఉపాధికి అనుసంధానం చేసే లక్ష ్యంతో ముందుకెళ్తోంది. నైపుణ్యాధారిత, ఉపాధిసిద్ధమైన భారత్ కోసం మద్దతుగా నిలుస్తోందని తెలిపారు.

## అర్హులైన నిరుపేదలకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు చేయాలి

**బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్**

ప్రభాతవార్త ఎలుకతుర్తి

మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ కు అందించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ వివిధ పార్టీలకతీతంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలని ఈ సందర్భంగా అన్నారు కేవలం కాంగ్రెస్ పార్టీ వారికే కేటాయించడం పట్ల చట్ట విరుదామని పార్టీలకతీతంగా ప్రతి ఒక్క పార్టీకి నిరుపేద కుటుంబాలకు అందించాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ . నాయకులు మాజీ మండల దీక్షలు ముస్కే వెంకటేష్ యాదవ్ కంచర్ల శంకరయ్య పెరుగు మధు. బూర్గుల రామారావు శ్యామల సురేష్ రెడ్డి కొమ్మిడి లచ్చిరెడ్డి ఎడ్ల రగోతం రెడ్డి ఠాకూర్ శ్యామ్ సింగ్ . సుమ కిష్టయ్య అల్లి కుమార్ నాంపల్లి అశోక్ బొక్కల పాటీ కుమార్ మొదలగు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మున్సిపల్ అభివృద్ధి వేగవంతంగా చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, జూన్ 27 (ప్రభాతవార్త) :* మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి టౌన్‌ప్లానింగ్, ఎల్ఆర్ఎస్, రెవెన్యూ, శానిటేషన్, ఇంజనీరింగ్ పనుల అభివృద్ధిని సమీక్షించారు. ఈ



సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బిల్డింగ్ అనుమతులు వేగవంతంగా జారీచేయాలని నిర్మించిన ఇండ్లకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. శానిటేషన్ సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కాని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు మున్సిపల్ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నివేదికలను అందజేయాలన్నారు. అదే విధంగా రెవిన్యూ శాఖ అధికారులు మ్యుటేషన్‌లు పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ డి.ఈ.రాజ్‌కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారిణి ప్రశాంతి, శానిటరి ఇన్స్పెక్టర్ గోపయ్య, ఆర్వోలు బాబు, శ్రీనివాస్ స్వామి పాల్గొన్నారు.



జనగామ వార్త

## టెన్త్ అడ్వాన్స్ సప్లమెంటరీలో జిల్లా ప్రథమస్థానం

**- డీఈవో డి.భోజన్న**



*జనగామ టౌన్, జూన్ 27 (ప్రభాతవార్త) :* ఈటీవల జరిగిన పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల్లో జనగామ జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వెలువడిన అడ్వాన్స్ సప్లయమెంటరీ పరీక్షల ఫలితల్లో జనగామ జిల్లా 100శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈపరీక్షల్లో 48మంది బాలూరు, 27మంది బాలికలు మొత్తం 75మంది హాజరు కాగా, అందరూ ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మాట్లాడుతూ, పదవ తరగతి రెగ్యులర్ పరీక్షల్లో 3వ స్థానం సాధించడానికి జిల్లా పాలనాధికారి షేక్ రిజ్వాన్ బాషా ఆధ్వర్యంలో చేపట్టిన విజయోస్తు కారణం కాగా, ఈ ఫలితాలు వారి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రేరణ కార్యక్రమం వల్ల సాధ్యమైందన్నారు. ఈ విజయాల వెనుక స్ఫూర్తిగా నిలిచిన కలెక్టర్‌కు, ఈ దిశగా కృషి చేసిన అందరూ ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఇంటర్ అడ్మిషన్ తీసుకునే వరకు మానిటరింగ్ చేయాల్సిందిగా కలెక్టర్ తెలియచేసినట్లు డీఈవో పేర్కొన్నారు.

## విద్యార్థులకు టై-బెల్టులు బహుకరణ



*రఘునాథపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త) :* మండలంలోని కంచనపల్లి ప్రాథమిక పాఠశాలలో మాధవరావు పూర్వవిద్యార్థి తాను చదువుకున్న స్కూల్లో సుమారు 70మంది పిల్లలకు టైలు, బెల్టులు బహుకరణ చేశారు. గత కొద్ది సంవత్సరాలుగా మూతబడిన స్కూలును ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో తెరిచారని, ఈ పాఠశాలలో 24మంది విద్యార్థులతో గత సంవత్సరము నిర్వహించారని, కాగా, ఈ సంవత్సరం 105మంది పిల్లలు చేరినందున వారు నేను చదువుకున్న స్కూలులో పునఃప్రారంభమై 105 మంది పిల్లలు చేరడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకుగాను నావంతు బాధ్యతగా పిల్లలకు టై, బెల్టులు ఇవ్వడం జరిగిందని పూర్వ విద్యార్థి మాధవరావు తెలిపారు. మాధవరావు ప్రస్తుతం కోలుకొండ గ్రామంలో ఉపాధ్యాయునిగా పని చేయుచున్నట్లు తెలిపారు. ఐతే తనలాగే గ్రామంలో దాతలు ముందుకు వచ్చి పాఠశాలకు ఇంకా కొంతసాయం చేస్తే ఈ పాఠశాల అభివృద్ధి పథంలు ముందడుగులో ఉంటుందని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టరు సునీత, ఉపాధ్యాయులు, పాఠశాల తిరిగి తెరిచేందుకు సహకరించిన రాపోలు రామ్మూర్తి, హై స్కూల్ హెడ్మాస్టర్ దశరథ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేజ్ వీల్ వాహనాలతో రోడ్లపైకి వస్తే కఠినచర్యలు




*బచ్చన్నపేట, జూన్ 27 (ప్రభాతవార్త) :* కేజ్ వీల్ వాహనాలు రోడ్డుపైకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎస్.కె.హమీద్ హెచ్చరించారు. శుక్రవారం ఎస్ఐ హమీద్ విలేకరులతో మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలోని ట్రాక్టర్ యజమానులు బురద దున్నడానికి కేజ్ వీల్స్ ట్రాక్టర్లు వేసుకొని రోడ్లపైన ప్రయాణించ కూడదని, అలా ప్రయాణించి దొరికినట్లయితే మొదటి సారిగా రూ.10వేల జరిమానా, రెండోసారి పట్టుబడినట్లయితే రూ.20వేల జరిమానా ఉంటుందని, మూడోసారి పట్టుబడినట్లైతే ట్రాక్టర్స్ సీజ్ చేయబడుతుందని హెచ్చరించారు. ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్‌తో బీటీ రోడ్లు, సీసీరోడ్ల పై నడపడంవల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని తెలిపారు. కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయన్నారు. ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్‌తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన, సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కాబట్టి ఇట్టి విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలని అన్నారు.

## జీపీ కారోబార్ల ముందస్తు అరెస్టు



*బచ్చన్నపేట, జూన్ 27 (ప్రభాతవార్త) :* సీఐటీయూ ఆధ్వర్యంలో హైద్రాబాద్లో తలపెట్టిన చలో పంచాయతీరాజ్ కమీషనర్ కార్యాలయం ముట్టడికి తరలి వెల్లకుండా ముందస్తుగా జీపీ సిబ్బందిని శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసున్నారు. ఎస్సై హమీద్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన కారోబార్లను ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయినవారిలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జేఏసీ నాయకులు కాల్ల ప్రభాకర్, కొమురెల్లి శ్రీనివాస్, టేకులపల్లి రాజు, ఎండీ. అన్వర్, గొల్లపల్లి బాబు ఉన్నారు.

## ట్రాలీ ఆటో బోల్తా... పలువురికి గాయాలు



*బచ్చన్నపేట, జూన్ 27 (ప్రభాతవార్త) :* డ్రైవర్ నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా ట్రాలీఆటో బోల్తా పడి ఘోర రోడ్డు ప్రమాదం తప్పిన సంఘటన బచ్చన్నపేట-ఆలేరు రహదారిపై చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలకేంద్రానికి చెందిన గంజీ రాజుకు చెందిన మణికంఠ హోల్‌సేల్ నిత్యావసర వస్తువుల దుకాణంకు సంబంధించిన ట్రాలీ ఆటో మణికంఠ దుకాణం నుండి కిరాణా వస్తువులు తిసుకొని యాదాద్రి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని కిరాణా దుకాణాల్లో వస్తువులు సరఫరా చేయడానికి వెళ్తున్న క్రమంలో బచ్చన్నపేట శివారు బచ్చన్నపేట నుండి ఆలేరు వెళ్ళే రహదారిలో బోల్తా కొట్టింది. ఈఘటనలో డ్రైవర్ మల్లేష్‌తో పాటు మహేందర్ వాహనంలో ఉండడంతో తీవ్రమైన గాయాలు కాగా జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఎదురుగా వేరే వాహనాలు వస్తే ఘోర రోడ్డు ప్రమాదం జరిగేదని ఎదురుగా ఏ వాహనం రాకపోవడంవల్ల ప్రమాదం తప్పిందన్నారు.

## పరిశుభ్రతపై గ్రామాల్లో సర్వే

*బచ్చన్నపేట, జూన్ 27 (ప్రభాతవార్త) :*



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న సామూహిక ఇంకుడు గుంతలు, నివాసగృహాలలోని ఇంకుడు గుంతలు గ్రామంలో గల డంపింగ్ షెడ్, ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ నందు కంపోస్ట్ ఎరువుల తయారీపై వివరాలు సేకరించడానికి ఎస్‌బిఎం డైరెక్టర్ సెంట్రల్ టీం శుక్రవారం గ్రామపంచాయతీ బచ్చన్నపేటలో సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా అంగన్వాడి కేంద్రాలు గ్రామపంచాయతీ కార్యాలయం ప్రైమరీ స్కూల్, కేజీబీవీ స్కూల్స్ కొన్ని నివాస గృహాలలో మరుగుదొడ్ల వాడకం, ఇంకుడు గుంతల నిర్మాణం పరిసరాల పరిశుభ్రతపై సర్వే చేయడం జరిగిందన్నారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూన్ 27 (ప్రభాతవార్త) :* ఆస్పత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్య అందించాలని, అదేవిధంగా వైద్యులు అందుబాటులో ఉంటూ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సిటీస్కాన్ పనితీరుకు సంబంధించిన డెమోని కలెక్టర్ పరిశీలించి వచ్చేవారం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఫిజియోథెరపీ విభాగం సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ నిల్వకేంద్రం నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, అకస్మాత్తుగా రక్తం సరఫరా చేసేందుకు సరిపడా యూనిట్‌లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం వైద్యంకోసం వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడి ఆస్పత్రి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. భోజన సదుపాయాలపై కలెక్టర్ రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్



డాక్టర్లతో మాట్లాడుతూ వైద్యులు అందుబాటులో ఉండాలని, అలాగే నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల పర్యవేక్షకులు గోపాలరావు, ఆర్.ఎం.ఓ. లక్ష్మీనారాయణ, డాక్టర్లు అనురాధ శంకర్, పద్మ, ప్రభ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## స్కూల్లో డ్రగ్ నివారణ అవగాహన సదస్సు

*రఘునాథపల్లి, జూన్ 27 (ప్రభాతవార్త) :*



రఘునాథపల్లి మండలంలోని వెల్దిమోడల్ స్కూల్లో రఘునాథపల్లి ట్రైని ఎస్సై మనీషా ఆధ్వర్యం లో పోలీస్ టీం పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీ, విద్యార్థులకు డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనర్థాలని వివరించారు. విద్యార్థులచే యాంటీ డ్రగ్ ప్లెడ్జ్ చేయించారు. ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్టు లేదా విక్రయిస్తున్నట్టు మీ దృష్టికి వస్తే యాంటీ డ్రగ్ టోల్ ఫ్రీ నెంబర్ 1908, అలాగే నేషనల్ టోల్ ఫ్రీ నెంబర్ 14446కి కాల్ చేసి సమాచారం అందివ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్, ఉపాధ్యాయులు గణేష్ కందగట్ల, మల్లెం శ్రీధర్, కట్టా రాజు, పోరిక పార్వతి, పిఈటి మారపాక రాజయ్య, బాలరాజు పాల్గొన్నారు.

# సైరన్ మోగడు సమస్య పరిష్కారం కాదు

**-ఇది నల్లబెల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ పరిస్థితి**

**-అధికారులకు విన్నవించుకున్న ఫలితం శూన్యం**

**-ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు**

*నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త*



పాలకులు రెప్పపాటునైనా విద్యుత్తు అంతరాయం ఉండకూడదని తరచూ ఆయా సభల్లో పునరుద్ఘాటిస్తుంటే మరోపక్క ప్రభుత్వ వైఫల్యమా లేక సంబంధిత ఉన్నతాధికారుల నిర్లక్ష్యమా తరచూ విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న సంఘటన నల్లబెల్లి మండల కేంద్ర విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.వివిధ విద్యుత్ సమస్యలతో ఉన్నప్పుడు సైరన్ మోగాల్సిన పరికరం గత సంవత్సర కాలం క్రితం పాడైపోయినప్పటికీ పట్టించుకునే నాథుడు కరువైయాడని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సైరన్ మొగుడు సమస్య పరిష్కారం కాదంటూ స్థానికులు పేర్కొంటున్నారు.నల్లబెల్లి మండల కేంద్రం సమీపంలోని 33/11కెవి సబ్‌స్టేషన్ 16 నెలల కాలం నుండి విద్యుత్ సమస్యను ఎదుర్కొంటుంది.ఈ సబ్ స్టేషన్ పరిధిలోని మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో తరచూ విధించడం ద్వారా పలువురు ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమయపాలన లేని విద్యుత్ కోతలతో అటు ప్రభుత్వ వైఫల్యం లేక ఇటు అధికారుల నిర్లక్ష్యమా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.రాత్రివేళ సైతం విద్యుత్ రెండు మూడుసార్లు విద్యుత్ కోతలతో పడుకోవడానికి సైతం వీలుకాకుండా ఉంది.ఇటీవల మూడు రోజుల క్రితం ఒక రోజుకు 24గంటలలో 39సార్లు విద్యుత్ అంతరాయం పట్ల పలువురు ముక్కుపై వేలేసుకుంటున్నారు.ఇదెక్కడి విద్యుత్తు సరఫరా ఇలాగైతే దోమల బెడదతో అనారోగ్యం పాలు కావాల్సిందే అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై సంబంధిత ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకునే నాథుడు కరువైయ్యాడని అంటున్నారు.మరోపక్క గ్రూపు ట్రిప్పు పేరుతో ఉదయం గ్రామపంచాయతీ వాళ్లు కొళాయి నీళ్ల వేసే సమయంలో సైతం విద్యుత్తు అంతరాయం కలగడం పట్ల కావాలనే అంతరాయం చేస్తున్నారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విద్యుత్తు అంతరాయం కలగడం సహజం.చిన్న సమస్యను పెద్ద సమస్య అయ్యేదాకా అధికారులు పట్టించుకోవడమే దీనికి కారణమని పలువురు మేధావులు విద్యావంతు లు పేర్కొంటున్నారు.మరో పక్క ఏ ఏ ప్రాంతాలలో విద్యుత్ సమస్య ఉందో సబ్ స్టేషన్లో ఉండే ఆపరేటర్లకు తెలియజేయడానికి సైరన్ మోగే పరికరం ఉన్నప్పటికీ గత సంవత్సరం కాలంగా ఈ పరికరం పాడైపోయిన కొత్తది అమరచడానికి సైతం అధికారులు సుముఖత చూపకపోవడం పట్ల సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అంటున్నారు.ఇప్పటికైనా సంబంధించిన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తరచూ విద్యుత్తు అంతరాయం జరగకుండా ఈ సమస్యను జటిలం కాకుండా సత్వరమే పరిష్కరించి నల్లబెల్లి మండల కేంద్రానికి సంబంధించిన సబ్ స్టేషన్ పరిధిలోని తరచూ విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని పలువురు ప్రభుత్వాన్ని విద్యుత్ శాఖను డిమాండ్ చేస్తున్నారు.ఈ సమస్య పై ప్రభాతవార్త పలుమార్లు మండల విద్యుత్ అధికారిని వివరణ అడిగితే దాటవేసే సమాధానం తప్ప సరియైన సమాధానం చెప్పకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని అనిపిస్తుంది.

# నర్సంపేట వార్త

## బాలాజీ టెక్నో స్కూల్లో ఎంఎస్ఎంఈ డే

*నర్సంపేట, జూన్ 27, ప్రభాతవార్త*




బాలాజీ టెక్నో స్కూల్లో ఎంఎస్ఎంఈ డే 2025 ఉద్యమి భారత్ కార్యక్రమం బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్సీసీ థర్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈ పాత్ర ఎంతో ప్రాముఖ్యమని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని ప్రభుత్వాలు సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలకు చేయూత ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి ద్రవ్యోల్బణం తగ్గి ఆర్థికంగా ఎదుగుతారని ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి దోహదపడుతాయని ఈ రంగాన్ని మరింత బలంగా పోటీ తత్వంతో భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా దృష్టి సారించాలని కోరారు. ప్రతి విద్యార్థి మేక్ ఇన్ ఇండియా స్టార్టప్ ఇండియాలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రవీందర్‌రెడ్డి, రామ్మూర్తి, రాజేష్, లక్ష్మణ్, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుని ఎన్నిక

*నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త*




నల్లబెల్లి మండల అధ్యక్షులుగా పనిచేస్తున్న నకిరెడ్డి మహేందర్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఖాళీ అయిన నల్లబెల్లి మండల అధ్యక్షుడి స్థానానికి జరిగిన ఎన్నిక సమావేశానికి వరంగల్ జిల్లా పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎన్నిక నిర్వహించగా నల్లబెల్లి మండల ప్రస్తుత ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఉడుత రాజేందర్‌ని అధ్యక్షునిగా ప్రస్తుత మండల అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న బానోతు కృష్ణను మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు, ఖానాపురం మండల అధ్యక్షులు పెండెం భాస్కర్, చెన్నారావుపేట మండల మండల అధ్యక్షులు పి.సురేందర్‌గౌడ్ ప్రకటించారు.

## విద్యాకమిటి చైర్మన్ మృతిపట్ల విచారం

*చెన్నారావుపేట, జూన్ 27, ప్రభాతవార్త*

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ పానుగంటి కుమారస్వామి మృతిపట్ల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. ఇటీవలే కుమారస్వామి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే తమవంతు సహాయంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మంచాల సారయ్య, సాంబయ్య, పానుగంటి ప్రభాకర్, రాకేష్, అరుకాల భరత్, రూపిక సుమన్, రూపిక ప్రిన్స్ బాబు, తదితరులు ఉన్నారు.



## విద్యారంగంలో మొదటి స్థానంలో నర్సంపేట

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*ఖానాపురం, జూన్ 27, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలోనే నర్సంపేట నియోజకవర్గం విద్యారంగంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో శుక్రవారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన అధికారులతో కలిసి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ అధునాతనమైన హంగులతో 200 కోట్లతో నిర్మించబోయే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ వల్ల ఈ ప్రాంత విద్యార్థులకు అదృష్టమన్నారు. మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశం మన ప్రాంత పిల్లలకు వచ్చిందని అన్నారు. ఈ స్కూల్ మంజూరికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. భవిష్యత్ తరాల విద్యాభివృద్ధికి ఈ స్కూల్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఒర్సు తిరుపతి, ఏఎంసి వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నాయకులు బొబ్బ పసి, ముస్తఫాతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లా పిఆర్‌టియు టిఎస్ ప్రధాన కార్యదర్శికి సన్మానం

*నల్లబెల్లి, జూన్ 27, ప్రభాతవార్త*



వరంగల్ ఇల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నకిరెడ్డి మహేందర్‌రెడ్డికి నల్లబెల్లి పిఆర్‌టియు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందుండి పరిష్కరించే సంఘం పిఆర్టియు అని రాష్ట్రంలో గల 103000 ఉపాధ్యాయులలో 78000 పై చిలుకు సభ్యత్వంతో అత్యధిక సభ్యత్వం గల సంఘం పిఆర్‌టియు టిఎస్ అని ఇలాంటి సంఘంలో సభ్యత్వం పొందడం వరమని అన్నారు. హన్మకొండ జిల్లా అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, పూర్వ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వమ్మద్ అబ్దుల్ గఫర్, నల్లబెల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉడుత రాజేందర్, బానోతు కృష్ణ, రాష్ట్ర బాధ్యులు గౌని చంద్రశేఖర్, చిట్టిరెడ్డి తిరుపతిరెడ్డి, పురం భద్రీనాద్, లాడే రవీందర్‌రావు, రామస్వామి, కే.వెంకటరామ్‌నర్సయ్య, ముత్తోజు బిక్షపతి, జిల్లా బాధ్యులు కందకట్ల నాగరాజు, రాయరాకుల రజిత, రాజు, సీనియర్ ఉపాధ్యాయులు జీ.సదానందం, కర్ణకంటి రామ్మూర్తి, మలల్‌రావు, లింగమూర్తి, కీష్టకిషోర్, రాజన్‌బాబు, రవికుమార్, నల్లబెల్లి ఎమ్మార్సీ సిబ్బంది విజయ్, రవి, రాజేందర్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను వృదా చేయవద్దు

*దుగ్గొండి, జూన్ 27, ప్రభాతవార్త*

విద్యుత్ గృహ వినియోగదారులు విద్యుత్‌ను వృదా చేయవద్దని వరంగల్ సూపరిండెంట్ ఇంజనీర్ గౌతమ్‌రెడ్డి అన్నారు. మండలంలోని శివాజీనగర్ గ్రామంలో శుక్రవారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌ను ఎలా వినియోగించుకోవాలి జాగ్రత్తలు పాటించాలని రైతులకు వివరించారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యుత్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ప్రమాదాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జీఈ టెక్నికల్ సేఫ్టీఆఫీసర్ ఆనందం, జీఈ ఆపరేషన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జిని కలిసిన బార అసోసియేషన్

*భూపాలపల్లి, జూన్ 27, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు జయశంకర్ భూపాలపల్లి పోర్ట్ పోలియో జడ్జి !! తెలంగాణ హైకోర్ట్ జడ్జి శ్రీమతి ఈద తిరుమలదేవి గారిని మర్యాదపూర్వకంగా కలిసి బార్ అసోసియేషన్ లోని పలు సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలబోజు శ్రీనివాస చారి, వైస్ ప్రెసిడెంట్ బల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి వాల శ్రావణ్ రావు, జాయింట్ సెక్రటరీ సంగెం రవీందర్, లేడీ జాయింట్ సెక్రటరీ గార్లపాటి ప్రియాంక, లైబ్రరీ సెక్రటరీ కంప అక్షయ, స్పోర్ట్స్ !! కల్చరల్ సెక్రటరీ ఇందారపు శివకుమార్, కోశాధికారి మంగళంపల్లి రాజ్ కుమార్, ఈసీ మెంబర్ కనపర్తి కవిత, కందుల సుధారాణి, భూక్య రమేష్ నాయక్, రేగుల రాకేష్, నీలం ప్రశాంత్, వేశాల రవీందర్ పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించిన జనక్ ప్రసాద్

*భూపాలపల్లి, జూన్ 27, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనక్ ప్రసాద్ శుక్రవారం సెంటర్ ఫర్ డిఫరెంట్లీ ఎబుల్డ్ చిల్డ్రన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. శారీరక మానసిక పరిమితులు ఉన్న చిన్నారులు కూడా సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు కావలసిన మాలనీయత సదుద్దేశం ఉన్న కార్యక్రమాలను ప్రభుత్వ విధానాల్లో భాగంగా చేయాలని ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు సూచించారు.

## కొంపల్లి లో ఉచిత వైద్య శిబిరం

*భూపాలపల్లి రూరల్, జూన్ 27, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఆర్ ఎం పి రాష్ట్ర సహాయ కార్యదర్శి కీ,, శే,,శ్రీ వంగ వెంకటమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి దేవ్ హాస్పిటల్ డా,,సాయి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుంటోజు వెంకట్ నారాయణ సహకారంతో గుండెకు సంబంధించిన ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలు ఉచితంగా చేయటం జరిగింది ఈ కార్యక్రమములో కంటిలో పొరలు శుక్లాములు 25 మందికి వచ్చినట్టుగా గుర్తించి వారికి ఉచితముగా కంటి ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. సుమారుగా 150 మంది హాజరైనారు వీరికి ఉచితంగా 60 వేల మందులు ఇవ్వటం ఉచితంగా ఇవ్వటం జరిగింది . ఇట్టి ఉచిత వైద్య చిబిరాన్ని కొంపల్లి గ్రామంలో నిర్వహించి నందుకు ప్రజలు వంగ కుమారస్వామి కు కృతజ్ఞతలు తెలిపారు.



## వసతుల లేమి పై ఎంఈఓ కు ఫిర్యాదు

*చిట్యాల, జూన్ 27 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు లేవని ఆరోపిస్తూ ఎంఈఓ కోడెపాక రఘుపతికి ఏవీపీ జిల్లా నాయకులు రాకేష్, కార్తీక్, బంటి అజయ్ లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలను ఏబీవిపి నాయకులు సందర్శించి , పాఠశాలలో నీ సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు సక్రమంగా లేవని తెలిపారు. తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నా రు. విద్యార్థులకు ఆట స్థలం లేదని, వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించలేదని , ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ మండల విద్యాశాఖ అధికారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమించి నడుపుతున్న ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

*చిట్యాల, జూన్ 27 ప్రభాతవార్త:*

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఉమ్మ న బోయిన తిరుపతి తన మొబైల్ ఫోన్ ను గత ఆరు నెలల క్రితం పోగొట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సి ఈ ఐ ఆర్ పోస్టర్ ద్వారా మొబైల్ ఫోన్ ను గుర్తించి ఎస్ఐ శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ కోమల చేతుల మీదుగా బాధితులకి అందజేశారు.

## గిరిజన వసతి గృహాన్ని ఆశ్రమ పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలి

*నర్సంపేట, జూన్ 27, ప్రభాతవార్త*



గిరిజన వసతి గృహాన్ని ఆశ్రమ పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలి ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ అధికారి సౌజన్యకి వినతి పత్రం అందజేశారు. ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ పరిధిలో వడ్డెర కాలనీలో ఉన్న గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో చదువుతున్న గిరిజన విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందని అన్నారు.గిరిజన విద్యార్థులకు అనుగుణంగా అధికారులు స్పందించి గిరిజన వసతి గృహాన్ని ఆశ్రమం పాఠశాలగా అప్‌గ్రేడ్ చేసి గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రాములు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

*దుగ్గొండి, జూన్ 27, ప్రభాతవార్త*

యాదవుల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని బీసీ పవర్ రాష్ట్ర అద్యక్షులు గొల్ల కురుమ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజుయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం యాదవుల ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలన్నారు. యాదవులకు జనాభ దామష ప్రకారం నామినేటె పోస్టులు భర్తీ చేయాలన్నారు. రెండో దశ గొర్రెల పంపిణి కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. యాదవ కార్పొరేషన్‌కు పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలన్నారు. స్థానిక సంస్థలు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారి చేయాలన్నారు. పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ నెల 30న హైదరాబాద్ ఇందిరా పార్కు ధర్నా చౌక్ దగ్గర జరుగబోయే యాదవుల ఆత్మగౌరవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు నగబోయిన తిరుపతియాదవ్, బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజుగౌడ్, చేరాలు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

*భూపాలపల్లి, జూన్ 27, ప్రభాతవార్త*



మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను అరికట్టాలని భారత జాతీయ మహిళా సమాఖ్య( ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్ లో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నిర్మాణ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొరిమి సుగుణ హాజరై మాట్లాడుతూ.. దేశం, రాష్ట్రంలో జరుగుతున్న మహిళలపై అనేక హత్యాచారాలు దాడులు జరుగుతున్నాయని ఈ ప్రభుత్వాలు వాటిని అరికట్టడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచార దాడులను అరికట్టేందుకు దేశంలో నూతన చట్టాలు తేవాలని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించి మహిళలు రాజకీయాల్లో రాణించే విధంగా అవకాశాలు కల్పించాలన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వాలు తోడ్పాటున అందించాలని కోరారు. మహిళ హక్కులను సాధించుకోవడంలో మహిళలంతా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సుగుణ పిలుపునిచ్చారు. మహాసభల అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోగోలి లావణ్య, పెద్దమామల సంధ్య, క్యాథరాజు అనూష, పల్లెల రజిత, గడ్డం స్వరూప, కటకోళ్ల భారతి, ఇటుకల శ్రీలత, నజియా తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఏరియాలో పర్యటించిన సేఫ్టీ జిఎం

*భూపాలపల్లి, జూన్ 27, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో ఆర్జి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ మధుసూదన్ భూపాలపల్లి ఏరియా కి మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శాలువా కప్పి మొక్కను అందజేశారు. తదుపరి కేటీకే ఓసిపి టు ఓసిపి 3 సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా స్థానిక కేటీకే ఓసిపి టు ఓసిపి త్రీ ఉపరితల గనులను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి ఉపరితల గనులను సందర్శించారు. మొదటగా వ్యూ పాయింట్ వద్దకు చేరుకొని ఉపరితల గని యొక్క ప్లాన్ లను పరిశీలించి ఉపరితల గనులలో జరుగుతున్న పని విధానాలను స్థితి గతులను మరియు యంత్రాల యొక్క పని తీరును తెలుసుకోవడం జరిగింధి. భూపాలపల్లి ఏరియాలో సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాదించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేసుకొని రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ బొగ్గు ఉత్పత్తిని సాధించాలని సూచించారు . ప్రతి ఉద్యోగి షాప్ తప్పక పాటించాలని ఉద్యోగులందరు రక్షణ పరికరాలను ఉపయోగించి సమిష్టిగా కృషి చేసి ఉత్పత్తి శాతాన్ని పెంచి కంపనీ మనుగడకు తోడ్పడాలని తెలియజేశారు . రాబోయే వర్షాకాల వాతావరణానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తికి గానీ రవాణా కి గానీ ఎటువంటి ఆటంకం కలుగకుండా ముందస్తు ప్రణాళికలు ఇప్పటి నుండే సిద్ధం చేసుకొని ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏరియా సేఫ్టీ అధికారి ప్రసాద్, ఓసి 2 ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్యాంసుంధర్, మేనేజర్ రమాకాంత్, ప్రాజెక్ట్ ఇంజనీర్ క్రిష్ణయ్య, ఓసిపీ3 ప్రాజెక్ట్ ఆఫీసర్ భిక్షమయ్య, మేనేజర్ ఈ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజారావు , ఇతర అధికారులు పాల్గొన్నారు.



# స్పీడ్ గన్ నిబంధన ఏమైనట్లు ?

**చట్టం అమలులో మేన మీసాలు లెక్కిస్తున్న జిల్లా అధికారులు,**

**బస్సు యాజమాన్యాల నుంచి ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు, !!**

**చర్చల పేరిట కాలయాపనకు ఒప్పందం కుదిరినట్లు ప్రజల నుండి విమర్శలు, !!**

మరిపెడ ప్రభాతవార్త




విద్యార్థుల భద్రతపై ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు, నేటి సమాజంలో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్పీట్ గన్ నిబంధన మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నీరు గారి పోయింది. 50 కిలోమీటర్ల లోపు వేగాన్ని నియంత్రించే స్పీడ్ గన్ ఏర్పాటు చేసుకుంటేనే ఏ వానానికైనా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలనే ప్రభుత్వ ఆదేశాన్ని అమలు చేయడంలో జిల్లా రవాణా శాఖ అధికారులు మీనా మేషాలు లెక్కిస్తున్నట్లు ప్రజల నుండి బహిర్గతంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్కూల్ బస్సులకు ఈ స్పీడ్ గన్ ఏర్పాటు చేసే విషయంపై కఠినంగా వ్యవహరించాలని, ఆదేశాలు ఆదేశాలున్నా! అధికారులు పట్టించుకోకపోవడం లేదు. పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఈ నిబంధనను అమలు చేయకపోవడంపై జిల్లా ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తమవడంలో సందేహం లేదు. జిల్లా వ్యాప్తంగా సుమారు 180 ప్రైవేటు పాఠశాలల బస్సులు ఉన్నాయి. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించి నప్పటికి అవి కేవలం నామమాత్రంగానే చూశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం 15!! 20 శాతం బస్సులకు మాత్రమే నామమాత్రపు పరీక్షలు నిర్వహించి మామ అనిపించినట్లు తెలుస్తుంది. వాస్తవానికి స్పీడు గన్ ఏర్పాటు చేసుకుంటేనే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలనే నిబంధన ప్రభుత్వం నుండి కఠినంగా ఉన్నప్పటికీ, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పకడ్బందీగా అమలవుతున్న ఈ చట్టాన్ని మహబూబాబాద్ జిల్లాలో అధికారులు ఎందుకు నీరు గారు ఇస్తున్నారనే అనుమానాలు సర్వత్ర వినిపిస్తున్నాయి. స్కూల్ బస్సుల ప్రమాదాలను నిరోధించడానికి ప్రభుత్వం తీసుకున్న ఈ స్పీడ్ గన్ ఏర్పాటు నిర్ణయాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు తూచా తప్పకుండా పాటిస్తున్నారని తెలుస్తుంది. పాఠశాలల బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించడానికి ముందే ఆయా వాహనాలకు స్పీడ్ గవర్నర్ అమెరికా తప్పనిసరి అని యజమానులకు కరాకండిగా చెబుతున్నారు. స్పీడ్ గన్ లు బస్సులకు అమర్చుకోకుంటే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోగా ఆయా వాహనాలను సీజ్ చేసిన సంఘటనలు అనేక జిల్లాలలో అమలయ్యాయి. పాత వాహనాలకు ఆయా యజమానులు మెకానిక్ వద్ద స్పీడ్ గన్ అమర్చుకున్న తర్వాతనే ఫిట్నెస్ పరీక్షలకు రావాలనీ ఇతర జిల్లా అధికారులు తేల్చి చెప్పినట్లు తెలుస్తుంది. మహబూబాబాద్ జిల్లాలో అధికారులు దీనికి భిన్నంగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు చట్టాన్ని నీరు గారు చేస్తున్నట్లు ప్రజల నుండి విమర్శలు బైర్గతంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల బస్సులను స్పీడ్ గన్ నిబంధన పాటించే విధంగా చూడాలని, పిల్లలను ప్రమాదాల నుండి రక్షి ంచాలని, పిల్లల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిన విజిలెన్స్ అధికారులు.

**పీడి మధూసూధన్ రాజు**

బయ్యారం, ప్రభాత వార్త, జూన్ 27.




మండలంలో 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు ఉపాధి హామీ పనులలో సోషల్ ఆడిట్ ను విజిలెన్స్ అధికారులు ఈ నెల 12 నుండి 27 వరకు నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కార్యక్రమానికి ఎంపిడిఓ విజయలక్ష్మి ్మ అద్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాద్ జిల్లా పీడి మధుసూదనా రాజు, ఈజీఎస్ విజిలెన్స్ అధికారి ఆదాం, మన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. సోషల్ ఆడిట్లో సిబ్బంది మండలంలో ఈజిఎస్ 01, పనుల వ్యయం 4,74,67,605 రూపాయలు, పిఆర్ 01 పనులకు, 1.66,53,108 రూపాయలతో పనులు గావించారు. దీనిలో ఇరుసాలపురం, 22.608 బయ్యారం 18,022, 27పంచాయతీలో కలిపి 1,15,061 రూపాయలు పనులలో తేడాను సోషల్ ఆడిట్ సిబ్బంది గమనించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో ఎపిఓ నరేష్ ,మండల పంచాయతీ కార్యదర్శులు,, ఈజిఎస్ ఫీల్డు అసిస్టెంట్ లు, ఈసిలు, టిఏలు తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయుడు సర్వేపల్లి ని ఆదర్శముగా తీసుకోవాలి

**పదవి విరమణ అనేది కేవలం వయస్సు కు మాత్రమే**

**ఘనంగా సంక బద్రినారాయణ పదవి విరమణ వేడుకలు**

మహబూబాబాద్ బ్యూరో ,జూన్ 27: ప్రభాత వార్త :

ఉపాధ్యాయులు మాజీ రాష్ట్రపతి విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణ ల ఉన్నతంగా ఎదగాలని వారిని చూసి విద్యార్థులు సమాజ ప్రేరణ విద్యా కుసుమాలుగా ఎదుగుతారని అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం పిఆర్టియు జిల్లా అధ్యక్షులు సంక బద్రి నారాయణ పదవి విరమణ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో కలిసి డిప్యూటీ స్పీకర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రజాపాలనలో మంచి గౌరవం లభిస్తుందని. రాజకీయాలకతీతంగా ఉపాధ్యాయులు విద్యాలయాలను తీర్చిదిద్దాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తే విద్యార్థుల మానసిక పరిస్థితి మారుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .




## మాదిగలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలి

గార్ల, జూన్27 ప్రభాతవార్త:



తరతరాలుగా వివక్షతకు గురైన మాదిగలు ఇప్పుడిప్పుడే రాజ్యాంగ ఫలాలు అందుకుంటున్నారని, ఐక్యంగా ముందుకు సాగి ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్నిరంగాల్లో ఎదగాలని ఎమ్మార్పిఎస్ జిల్లా ఇన్చార్జి కోళ్ళ శివమాదిగ అన్నారు. ఎమ్మార్పిఎస్ మండల అద్యక్షులు దూడపంగు శ్రీనివాసరావు మాదిగ అద్యక్షతన మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సి వర్గీకరణ అమలులో లేకపోవడంతో విద్యా, ఉద్యోగ, సంక్షే రాజకీయ రంగాల్లో మాదిగలు వెనకబడి తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎస్సి వర్గీకరణ అమలు చేయించిన ఘనత వ్యవస్థాపక అద్యక్షులు మందకృష్ణ మాదిగకే దక్కుతుందని అన్నారు. 9శ్రాతం రిజర్వేషన్లు అందిపుచ్చుకొని విద్యార్థులు, నిరుద్యోగులు విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. జులై7న ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించి సహకరించిన అన్నికులాల వారికి కృతజ్ఞతలతో సత్కారం చేయనున్నట్లు పెద్దఎత్తున ఆరోజు జెండాల ఆవిష్కరణ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కో ఎంఎస్పి జిల్లా అద్యక్షులు పోలేపాక ఎల్లయ్యమాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, కొత్తపల్లి వెంకన్న, పుల్లూరు వెంకటేశ్వర్లు, పిడమర్తిరమేష్, తిప్పారపు హనుమంతరావు, దేశపక మురళికృష్ణ, పాపారావు, రాము, పృధ్వి, కృష్ణ, ఇమ్మడివెంకన్న, బాషపంగురాజు, గంగ, శారధ, రాజమ్మ, తదితరులున్నారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సేవాలాల్ వెంకన్న ఏకగ్రీవం

మహబూబాబాద్ టౌన్ జూన్ 27. ప్రభాత వార్త :

సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నూతన కమిటీ ఎన్నికలో భాగంగా మానుకోట జిల్లా శనిగాపురం గుండ్లబోడు తండాకు చెందిన వెంకన్న నాయక్ ను సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నూతన బాధ్యతలు ఇస్తూ నియామక పత్రాన్ని సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్ గారి చేతుల మీదుగా అందించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి, జాతీయ కమిటీకి ధన్యవాదాలు తెలుపుతూ ,జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఇచ్చిన బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని జాతి అభ్యున్నతి కోసం పాటుపడతానని వెంకన్న నాయక అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మోతిలాల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ ,రాష్ట్ర ఇంచార్జి డాక్టర్ మాలోత్ సైదా నాయక్ ,రమేష్ మహారాజ్, లకవత్ స్వరాజ్ నాయక్ ,బానోత్ కిషన్ నాయక్ , కొర్ర శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికలకు సిద్దంగా ఉండాలి : మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**ప్రజల్లో బిఆర్ఎస్‌పై విశ్వాసం పెరిగింది**

**దమ్ము,ధైర్యం ఉంటే ఇప్పుడు గెలవమనండి**

**పోలీసులు కాంగ్రెస్‌కు తొత్తులుగా మారారు**



*నెల్లికుదురు,జూన్ 27, ప్రభాతవార్త*

స్దానిక సంస్దల ఎన్నికలు వచ్చే సమయం ఆసన్నమౌతుంది,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కొల్పోయింది,ప్రజల్లో బిఆర్ఎస్‌పై విశ్వాసం పెరిగింది ఎన్నిలేవైనా గెలిచేది మనమేనని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు మహాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ దిశా నిర్దేశం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల స్దాయి నాయకుల విస్తృతస్దాయి సమావేశం మండల పార్టీ అద్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి అద్యక్షతన నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ముఖ్య అతిదిగా విచ్చేసి మాట్లాడుతూ....ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 420 హామీలను ఇచ్చి నేడు మహిళలకు రూ. 25వందలు,కళ్యాణలక్ష్మితోపాటు తులం బంగారం,ఎకరానికి 15వేల ఇస్తామని 12వేలు ఇవ్వడం,రూ. 2లక్షలపైనా ఉన్న రైతుల రుణమాఫీని రూ. 2లక్షలు చేయకుండా రూ. 2లక్షలపైనా ఉన్నవి అనే నెపంతో రైతుల రూ. 2లక్షల రుణమాఫీ చేయకుండా మోసం చేయడం వంటి అనేక మోసాలు చేయడం నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలలో చూస్తున్నామని,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రజలు తిట్టిన తిట్లు దేశంలో ఏముఖ్యమంత్రికి కూడ ఈ పరిస్దితి రాలేదన్నారు.కేవలం 18నెలల పాలనలోలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెంది ప్రజల్లో విశ్వాసం కొల్పోడంతో నేడు రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం,మహాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రజలు కావాలని కోరుకుంటున్నారన్నారు. మండలంలోని బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పార్టీకి సైనికుల్లా పనిచేసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.పదవి ఉన్నా లేకున్నా 24 గంటలు శంకర్‌నాయక్‌తోపాటు సతీమణి సీతామహాలక్ష్మి నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు.తాను ఎమ్మెల్యేగా మానుకోటను ఎజుకేషన్ హబ్‌గా తయారుచేశామన్నారు.నేడు నియోజకవర్గంలో తెగిన చెర్లను పూడ్చలేని పరిస్దితిలతో కాంగ్రెస్ ప్రభుత్వం,స్దానిక నాయకత్వం ఉందని,కేవలం స్వలాభం కోస చెరువు కట్టలను రివిట్‌మెంట్ పనులు చేయకుండా మట్టిపోసి బిల్లులు కాజేస్తున్నారని,నేడు మాజీ ఎమ్మెల్యేగా కాకుండా ఓ ఐబి ఇంజనీరుగా చాలెంజ్ చేసి చెప్తున్నా రివిట్‌మెంట్ చేయకుండా పోసిన మట్టికట్టలు తెగడం ఖాయమని,కడుపు నింపుకునే పనులు కాకుండా ప్రజలకు ఎక్కువకాలం నాణ్యతతో కూడిన పనులు చేయాలనిస్దానిక ఎమ్మెల్యేకు హితబోద చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేసి మోసపోయామని,తాము నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటే సేవలందిస్తున్నందున ఇప్పటికి తననే ఎమ్మెల్యే అనుకుంటున్నారని, దమ్ముంటే ఇప్పుడు ఎమ్మెల్యే మురళినాయక్ రాజీనామ చేసి గెలువండని సవాల్ విసిరారు.ఇక కాంగ్రెస్ పార్టీకి పోలీసులు తొత్తులుగా మారారని, ఇసుక మాఫీయాను, మాదక ద్రవ్యాలను అరికట్టడంలో పోలీసులు విఫలం చెందారన్నారు. పోలీసుల నిర్లక్ష్యంతోనే ఇనుగుర్తిలో హత్య జరిగిందన్నారు. గతంలో మండలంలోని వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరిన నాయకులు ఎందుకు చేరామని తప్పును తెలుసుకుని తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి రావడానికి వస్తున్నారని,పార్టీని మోసం చేసినొల్లను పార్టీలోకి రానించే పరిస్దితి లేదన్నారు.ఒకవేళ మండల పార్టీ సూచించిన వారిని మాత్రమే పార్టీలోకి తీసుకుంటామన్నారు.పార్టీలో కష్టపడ్డవారికి,తెలంగాన ఉద్యమకారులకు స్దానిక సంస్దల ఎన్నికల్లో సర్పంచ్,ఎంపిటీసి,జడ్పిటీసిగా అవకాశం తప్పకుండా దక్కుతుందన్నారు. రాష్ట్రపార్టీ అదేశాల మేరకు 32గ్రామ పంచాతీలకు సంబందించిన సర్పంచ్,ఎంపిటీసి, జడ్పిటీసి అభ్యర్దులకు సంభందించిన జాబితాను మండల కమిటీ తయారు చేసి తమకు అప్పగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాద్యక్షులు పులి రామచంద్రు,బొజ్యానాయక్,మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్,పిఏసిఎస్ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి,గుండా వెంకన్న,మాజీ మండల రైతుబందు కోఅర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,డివిజన్ యూత్ అద్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్,మాజీ ప్రజా ప్రతినిధులు బత్తిని అనీల్‌గౌడ్,బీముడు,ఎండి రహిమాన్, బిక్కు నాయక్,జగ్గయ్య,ఎచ్ అశ్విన్, ఆదిరెడ్డి, వీరగాని మల్లేషం,ఎడ్ల మహేష్,కందగట్ల వెంకటేష్, సలుగు శ్రీనివాస్,వరిపెల్లి వెంకటేష్, కడారి వెంకటరమణ,రాజులతోపాటు వివిద గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తయ్య మృతి తీరనిలోటు : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

*నెల్లికుదురు,జూన్ 27,ప్రభాతవార్త*

మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు ఎల్తూరి ముత్తయ్య అకాల మృతి పార్టీకి తీరనిలోటని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రెడ్ జాన్ వెస్లీ అన్నారు.శుక్రవారం మేచరాజుపెల్లి గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొజ్జ బిక్షమయ్య,కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు,రాష్ట్ర నాయకులు భూపాల్ జగదీష్,మహాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న,పాపారావు,దుద్దుల రామ్మూర్తి,బొల్లం అశోక్, నెల్లికుదురు,కేసముద్రం మంలడ కార్యదర్శులు ఇసంపల్లి సైదులు, గడిశాల వెంకన్న,నాయకులు బాబుగౌడ్,జయరాజ్,జలేందర్,తోట యాకయ్య, కావటి నర్సయ్య,పాయిలి వెంకన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్ వాడి లో అక్షరాభ్యాసం

*చిన్నగూడూరు,జూన్ 27, ప్రభాత వార్త*



మండలం లోని ఉగ్గంపల్లి గ్రామ పరిధి కూతల తండా అంగన్వాడి కేంద్రంలో డి పి ఓ మేడం ఆధ్వర్యంలో సూపర్వైజర్ ఆదేశాల మేరకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు బోడ సంధ్య వారి కుమారుడు బోడ రాజేందర్ కి అక్షరాభ్యాసం చేయించగా వివో అధ్యక్షురాలు అంగోత్ విజయ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలు బహుకరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విఓఏ డి ఎస్ పులసింగ్ విజయ భద్రమ్మ కాంతి భుజ్జి అంగన్వాడి టీచర్ శివమ్మ పాల్గొన్నారు

## కార్మికులను పర్మినెంట్ చేయాలి

*పర్వతగిరి, జూన్ 27, ప్రభాతవార్త*

కారోబర్‌లని బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లని ఎలక్ట్రిషన్లని పంప్ ఆపరేటర్లని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఎంపీడబ్ల్యు విధానాన్ని రద్దు చేయాలని చలో హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం ముందు మా ధర్నాలో పాల్గొనకుండా మా యొక్క ఉద్యోగ భద్రత, గ్రామ పంచాయతీలో వెట్టి చాకిరి చేస్తున్న ప్రభుత్వం మమ్ములను పర్మినెంట్ చేయుట లేదన్నారు. హక్కుల గురించి నాడు ఛలో హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం వెళ్తున్న సందర్భంగా తెల్లవారు జామాను పోలిసులు అరెస్టు చేసి పోలిస్టేషనర్‌కి తరలించారు. అరెస్టు అయిన వారిలో కారోబార్ కరుణాకర్, డ్రైవర్ ప్రభాకర్, రజిని, బాబు, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## డయాలసిస్ బాదితులకు పెన్షన్ ఇవ్వడం హర్షనీయం

**రూ.2వేల నుండి రూ.10వేలకు పెంచాలి**

*నెల్లికుదురు,జూన్ 27,ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం డయాలసిస్ బాదితులకు పెన్షన్ ఇవ్వడం హర్షనీయమని పెరుమాండ్ల చంద్రమౌళిగౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....నేను కూడ డయాలసిస్ బాదితున్నేనని,డయాలసిస్ రోగులకు వారానికి 2,3సార్లు డయాలసిస్ నిమిత్తం సూదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తున్నందున ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని,రోగుల బాదలు తెలిసిన దయా వృదయులైన ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్,ఎంపి బలరాం నాయక్‌లు స్పందించి మండల కేంద్రాల్లో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడంతోపాటు పెరుగుతున్న ఖర్చుల రీత్య డయాలసిస్ బాదితులకు ఇస్తున్న పెన్షన్‌ను కూ. 2వేల నుండి రూ. 10వేలకు పెంచి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## యువత స్వశక్తితో రాణించాలి : ఎమ్మెల్యే డా.మురళినాయక్

*నెల్లికుదురు,జూన్ 27,ప్రభాతవార్త*



యువత తాను ఎంచుకున్న రంగంలో రాణించి ఆర్దికంగా ఎదుగాలని స్దానిక ఎమ్మెల్యే డా,మురళినాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని నర్సింహులగూడెం స్టేజీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసుకున్న వారధి ఆగ్రిమార్టు దుఖానంను జిల్లా డిసిసి అద్యక్షులు భరత్‌చందర్‌రెడ్డితోపాటు స్దానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి యాస్మీన్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సత్యపాల్‌రెడ్డి,డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి,మండల కాంగ్రెస్ అద్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ మల్లేష్,నలమాస తోతాద్రీ,బోటిమీది తండ గ్రామశాఖ అద్యక్షులు జాటోతు వీరన్నలతోపాటు షాపు నిర్వాహాకులు పలువురు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శా

*నెల్లికుదురు,జూన్ 27,ప్రభాతవార్త*

మండలంలోని సంద్యతండా,శ్రీరామగిరి,రాజులకొత్తపల్లి,నైనాల గ్రామాలకు చెందిన ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను శుక్రవారం స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ డిసిసి జిల్లా అద్యక్షులు భరత్‌చందర్‌తోపాటు పలువురు నాయకులతో కలిసి పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,మార్కెట్ డైరెక్టర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జనశక్తి పార్టీ భూమిని కబ్జా చేయాలనీ, అమ్మాలని, కొనాలని చూసిన తీవ్ర పరిణామాలు ఉంటాయి

కొత్తగూడ జూన్ 27 ప్రభాత వార్త

కొత్తగూడ గ్రామ పంచాయితీ లోని గాంధీనగర్ గ్రామం లో శుక్రవారం అమరుడు శంకరన్న స్తూపం వద్ద దళిత బహుజన కూలి రైతు సమాఖ్య మరియు రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల యుగంధర్ అధ్యక్షతన నిర్వహించారు.సి పి యు ఎస్ ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ దైద వెంకన్న మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం 1/70 చట్టం అమలు చేయాలని, ఆదివాసులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతుల కోసం తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని, కల్తీ విత్తనాలు తీసుకొచ్చి రైతులను మోసం చేస్తున్న ఆ షాపులను సీజ్ చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. అమరుడు శంకరన్న స్తూపం వద్ద ఉన్నటువంటి భూమిని 1994లో ఉమ్మడి సిపిఐ( ఎం ఎల్ )జనశక్తి పార్టీ ఆధ్వర్యంలో ఆ భూమిని ఆవడం జరిగిందన్నారు. ఆ భూమి అమరవీరుల కుటుంబాలకు కేటాయించిన భూమి అని కొంతమంది ఆ భూమిని ఆక్రమించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అట్టి భూమిని ఎవరు కొనడం గాని అమ్మటం గానీ కబ్జా చేసిన తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.ఆదివాసీల కోసం 1/70 చట్టం అమలు కోసం మా గూడెంలో మా రాజ్యం కోసం మారోజు వీరన్న, రంగవల్లక్క స్ఫూర్తితో యాదన్న, సరాపక్క, భరతన్న, మల్లన్న, కోమ్మాలు, ధనసరి సాంబన్న, కుంజ రామన్నా రంగన్న, గోపన్న, చంద్రం, కృష్ణారెడ్డి, మంగన్న, కంబల్,ఇలా




ఎంతోమంది అమరులైనారనీ ఆ అమరుల ఆశయ సాధన కోసం ఆదివాసుల స్వయం పాలన స్వయం రక్షణ కోసం నిరంతరం పోరాడుతామని అన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసులను వెళ్లగొట్టి ఆ ప్రాంతంలో నుండి కనిజ సంపదను బహుళ జాతి సంస్థలైనటువంటి అంబానీ, ఆదాని కి అప్పజెప్పడం కోసం కుట్రలు జరుగుతున్నాయన్నారు. దానిలో భాగంగానే ఇక్కడ నుండి భూమిని కబ్జ చేయటానికి కొంతమంది శక్తులు ఈ భూమిని కజేయాలనీ చూస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిపియుఎస్ఐ ములుగు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మ ణ్, రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను కుమార్, కూలి రైతు సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ పిట్టల రాజమోళి, మాతంగి శంకర్, ధనికల రామన్న, వరకల జ్యోతక్క, కోరే శ్రీను, శాంత, ఈ బుచ్చయ్య, సుభద్ర, సరళ, అంబరీష , సీపియుఎస్ఐ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, మనుబోతుల మల్లేష్, శనిగరపు బిక్షపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ సిబ్బందిని ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

కొత్తగూడ జూన్ 27ప్రభాత వార్త



కొత్తగూడ మండలంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ సిబ్బంది ని ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు నేడు చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో న్యాయమైన హక్కుల కోసం పోరాడుతుంటే ముందుగానే అరెస్టు చేయడం సరైనది కాదని గ్రామపంచాయతీ సిబ్బంది అన్నారు.

## వ్యవసాయాధికారుల క్షేత్ర సందర్శన

గూడూరు, జూన్ 27, ప్రభాతవార్త

మండలంలోని గాజులగట్టు గ్రామంలో శుక్రవారం వ్యవసాయాధికారులు పర్యటించి సాగులో ఉన్న పంట క్షేత్రాలను పరిశీలించారు. గ్రామ శివారులో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్న రైతులతో వారు మాట్లాడారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో తడి లేదా పొడి పద్ధతిలో విత్తన శుద్ధి చేసుకోవాలని, తడి పద్ధతిలో అయితే లీటరు నీటికి 3 గ్రాముల కార్బండిజమ్ కలిపి ఆ నీటిలో కిలో విత్తనాలను 12 నుండి 24 గంటలు నానబెట్టిన తర్వాత మండె కట్టి విత్తుకోవాలన్నారు. అదే పొడి పద్ధతైతే కిలో విత్తనానికి 1 గ్రాము కార్బండిజమ్ కలిపిన విత్తనాలను నేరుగా నారుమడిలో చల్లుకోవచ్చని సూచించారు. వరినారుకు మధ్యకాలిక రకాలను జూలై 15 వరకు, స్వల్పకాలిక రకాలను ఆ మాసం చివరి వరకు వేసుకోవచ్చన్నారు. వానాకాలంలో మొక్కజొన్నను బోదె సాళ్ల పద్ధతిలో వేసుకోవాలని, దీని వల్ల అధిక వర్షాలు కురిసిన సమయంలో పంట నీటి



ముంపుకు గురికాకుండా ఉంటుందన్నారు. మొక్కజొన్నను అదేవిధంగా ప్రత్తిని కూడా జూలై 15 వరకు రైతులు విత్తుకోవచ్చన్నారు. యూరియాను మోతాదుకు మించి వాడవద్దని, భూసారాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ అజ్మీర శ్రీనివాస్, ఎఓ అబ్దుల్‌మాలిక్, ఎఇఒ మధు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం ప్రారంభం

కొత్తగూడ జూన్ 27 ప్రభాత వార్త



మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నూతన భవనం నిర్మాణ కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క సూచనల మేరకు శుక్రవారం భవన నిర్మాణం కు ముగ్గులు పోసిన కుంజ కుసుమాంజలి సూర్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య.చల్ల నారాయణరెడ్డి రాష్ట్ర నాయకులు, సుంకర బోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు లావణ్య వెంకన్న, జిల్లా నాయకులు. బానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ.కొత్తగూడ టౌన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మడి సమ్మయ్య ,రాజం సారంగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు. బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ,ముస్కు వెంకన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, మల్లెల రణధీర్ కొత్తగూడ మాజీ సర్పంచ్, వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు, వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు, నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు. కే ఉపేంద్ర చారి బ్లాక్ ప్రధాన కార్యదర్శి. కందుల సందీప్ పార్టీ ఎన్ రోలర్, సంఘీ సంపత్ ఎస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయంగా అరెస్టు చేసారు

గూడూరు, జూన్ 27, ప్రభాతవార్త

తమ డిమాండ్ల సాధనకై శుక్రవారం కమీషనరేట్ ముట్టడికి వెళుతున్న పంచాయతి కార్మికులను పోలీసులు ఆదిలోనే అడ్డుకొని అరెస్టు చేయడం అన్యాయమని తెలంగాణ గ్రామపంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు ఎండి మొహినొద్దీన్ ఆవేదన వ్యక్తం చేసారు. పంచాయతి కార్మికులకు గ్రీన్ ఛానల్‌ద్వారా ప్రతి నెల వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన ప్రభుత్వం మూడు మాసాలుగా వేతనాలు చెల్లించని పరిస్థితిపై శాంతియుతంగా రాష్ట్ర పంచాయత్‌రాజ్ కమీషనరేట్ ముందు నిరసన తెలిపేందుకు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం బయలుదేరిన పంచాయతి కార్మికులను పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు




చేసారన్నారు. ఇదే క్రమంలో తనతో పాటు గూడూరు పంచాయతి సిబ్బందిని కూడా అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలించారని తెలిపారు. ప్రభుత్వం పంచాయతి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జివో నం 51ని సవరించాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వేతనాలను గ్రీన్‌ఛానల్ ద్వారా ప్రతి నెల క్రమంతప్పకుండా అందించాలని మొహినొద్దీన్ డిమాండ్ చేసారు.

## ఎక్సైజ్ అధికారుల గుడుంబా దాడులు



కేసముద్రం, జూన్ 27, ప్రభాతవార్త

మండలంలోని పెనుగొండ గ్రామంలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 40 లీటర్ల గుడుంబా, 5 సెల్‌ఫోన్లు సీజ్ చేసి పది మందిని అదుపులోకి తీసుకున్నట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా 4 కేసులు నమోదు చేసి అరెస్టు చేసిన సక్కుబాయి, లక్ష్మి, వీరయ్య, లక్ష్మి, కౌసల్య, లక్ష్మి, ఖాజాబీ, విజయ, వీరస్వామి, రామనరసమ్మలను కేసముద్రం తహసీల్దార్ వివేక్ ముందు అదే రోజు హాజరు పరచినట్లు తెలిపారు. ఈ దాడుల్లో వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ సిఐలు కె నాగయ్య, సిహెచ్ నీరజ, ఎస్ఐలు రజిత, రాజేశ్వరి, కిరీటి, సిబ్బంది పాల్గొన్నారు. గుడుంబా తయారు చేసినా, వాటికి ఉపయోగించే ముడి పదార్థాలు విక్రయించినా, రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ భిక్షపతి అన్నారు.

## నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలి

కేసముద్రం, జూన్ 27, ప్రభాతవార్త

ప్రభుత్వ నిర్దేశించిన నిబంధనల ప్రకారమే లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని హౌజింగ్ ఎఇ అభినయ్ కోరారు. మండలంలోని పెనుగొండ గ్రామ రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ లబ్ధిదారుల అవగాహన సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. మంజూరు పత్రాలు జారీ అయిన వారు మాత్రమే ఇళ్లు నిర్మించుకోవాలని, నిర్మాణాలకు ముగ్గు పోసిన తర్వాత ఆ ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. నిబంధనల ప్రకారం 400 నుండి 600 చదరపు ఫీట్ల లోపు మాత్రమే ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణంలో టాయిలెట్ నిర్మాణం తప్పనిసరిగా ఉండాలన్నారు. నిర్మాణ మేస్త్రీలకు చదరపు అడుగుకు రూ.3 వందల చొప్పున మాత్రమే చెల్లించాలని తెలిపారు.

## విద్యుద్ఘాతంతో కాడెద్దు మృతి

కేసముద్రం, జూన్ 27, ప్రభాతవార్త

మండలంలోని మర్రితండాలో భూక్య లక్ష్మణ్‌కు చెందిన కాడెద్దు శుక్రవారం విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి రోజు మాదిరిగానే ఎద్దును మేతకు తీసుకువెళ్లగా గడ్డి మేస్తూ ఆ ప్రాంతంలో ఉన్న విద్యుత్ స్తంభం పక్కకు వెళ్లి విద్యుత్ ప్రసరిస్తున్న ఎర్త్‌వైర్‌ను తగిలడంతో విద్యుద్ఘాతానికి గురైన ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన కాడెద్దు విలువ రూ.65 వేల వరకు ఉంటుందని రైతు లక్ష్మణ్ బోరున విలపిస్తూ తెలిపాడు. ఇదిలా ఉండగా విద్యుత్, పశుసంవర్ధకశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. తనకు న్యాయం చేయాలని రైతు వేడుకున్నాడు.



# ఆక్రమణకు గురవుతున్న బయ్యారం అడవులు

**పోడు పేరుతో రిజర్వ్ ఫారెస్ట్‌లో సాగు**

**మౌనంలో ఫారెస్ట్ అధికారులు...?**

*బయ్యారం, ప్రభాత వార్త, జూన్ 27.*







మండలంలోని రిజర్వ్ ఫారెస్ట్ పోడు సాగుతో రోజు రోజుకు రిజర్వ్ ఫారెస్ట్ తరిగిపోతోంది. దీంతో పర్యావరణానికి పెను ముప్పుగా వాటిల్లుతుందని పలువురు పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు బయ్యారం చుట్టుపక్కల దట్టమైన అడవి ప్రాంతం గుట్టలతో నిండి ఉండేది. దీనితో వర్షాలు ఈ ప్రాంతంలో సమృద్ధిగా వచ్చి పంటలు బాగా పండేవి. 2005 సంవత్సరంలో పోడు పట్టాల చట్టం రావడంతో ఇదే అదునుగా భావించి రిజర్వ్ ఫారెస్ట్ లో కొంతమంది పోడు పేరుతో అటవీ ప్రాంతాన్ని క్లీన్ చేస్తున్నారు. అనంతర పరిణామాలలో సుమారుగా 2016 వరకు 9,000 మందికి పోడు సాగుదారులకు పోడు పట్టాలు గత ప్రభుత్వాలు మంజూరు చేయడం జరిగింది. నేటికీ పోడు పేరుతో గుట్టలపై ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లో దోజర్ బండ్లతో అడవిని శుభ్రం చేసి సాగుకు ఆమోదయోగ్యంగా పలువురు మలుచుకుంటున్నారు. పోడు సాగు నియంత్రణకు అటవీ అధికారులు ట్రెంచ్ ఏర్పాటు చేసిన కానీ హద్దులు దాటి అటవీలోనికి ప్రవేశించి పోడు పేరుతో అడవి ప్రాంతాన్ని పలువురు తమ రాజకీయ అండదండలతో సాగు చేస్తున్నారు. పోడు పేరుతో ఏజెన్సీ గ్రామాలలో ఒక్కొక్క కుటుంబానికి 50 నుండి 60 ఎకరాలు ఉన్నదంటే ఒకసారి మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. సాగు భూములు లేనివారు సాగు చేసుకుంటే తప్పేమి కాదు, కానీ దానికి విరుద్ధంగా అటవీ అధికారుల నిర్లక్ష్యంతో రిజర్వ్ ఫారెస్ట్ రోజురోజుకు తరిగిపోతుంది. అదేవిధంగా రిజర్వ్ ఫారెస్ట్ లో ట్రెంచ్ లు గుట్టల పైకి పరుగులు పెడుతూ ఉన్నాయి. ఒకసారి ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ హద్దుగా ట్రెంచ్ నిర్మాణం చేసినా, ట్రెంచ్ హద్దులు దాటి పోడు సాగు చేస్తున్నారు. అడవి పోడుగా మార్చే వారిని అడ్డుకోవలసిన ఫారెస్ట్ అధికారులు మీనామేషాలు లెక్కించడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలంలో ఈ తంతు కాచనపల్లి, బండ్లకుంట, గౌరారం, మొట్ల తిమ్మాపురం, కొత్తపేట, ధర్మాపురం, వినోభనగరం, బయ్యారం, కంబాలపల్లి, మిర్యాలపెంట, సాంభతండ, నారాయణ పురం, తీత్రి తండ, మొట్ల తండ తదితర రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దు ప్రాంతాలలో ట్రెంచ్ హద్దులను దాటి పోడు సాగు ఏదేచ్ఛగా కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పోడు నియంత్రణ చేయకుంటే, రాబోయే రోజుల్లో చూడటానికి కూడా ఫారెస్ట్ మిగలదేమో అని సందేహాలు నెలకొన్నాయి. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి గుట్టల మీద అడవులను నరికి పోడు చెయ్యకుండా అడ్డుకొని అడవి

## ముగిసిన కేంద్ర బృందంసభ్యుల పర్యటన

**- కలెక్టర్‌ను కలిసిన కేంద్ర బృంద సభ్యులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జలశక్తి అభియాన్‌కింద నేషనల్ వాటర్ అవార్డులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలనకై వచ్చిన కేంద్రబృందం పర్యటన శుక్రవారం ముగియడంతో బృంద సభ్యులు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భజల సంరక్షణకై చేపట్టిన చర్యలు, గ్రామాలలో పారిశుద్ధ నిర్వహణ తీరు బాగుందన్నారు. బతుకమ్మకుంట అభివృద్ధి కూడా భూగర్భ జలాల సంరక్షణకి చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మన జిల్లా మనసీరులో భాగంగా తక్కువ ఖర్చు తో కలెక్టరేట్‌లో నిర్మించిన ఇంకుడు గుంతని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించి చాలా మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. కాగా, ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర బృంద సభ్యులు అశ్వరావుపల్లి ఆర్‌ఎస్ రిజర్వాయర్, మీదిగొండ చెక్‌డ్యాం, వెల్దిలో బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, వాగల్లులో ఆయిల్ ఫామ్‌సాగు, నెల్లుట్లలో ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ప్లాంటేషన్ నర్సరీ, రఘునాథపల్లిలో ఫీజో ఎలక్ట్రిక్ మీటర్, పాలకుర్తిలో ఫామ్‌పాండ్స్, వాటర్ ట్యాంకు, పైప్‌లైన్ నిర్మాణాలు, కంపోస్ట్ పెట్టు, జనగామలోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీఆర్‌డీఓ వసంత తదితరులు పాల్గొన్నారు.



## బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*




బాలికల సంరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అని జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న అన్నారు. శుక్రవారం లింగాలగణపురం మండలం నెల్లుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ పాఠశాల, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న రెండు రోజులశిక్షణ కార్యక్రమానకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశ భవిష్యత్‌ను నిర్ణయించే స్థాయికి ఆడపిల్లలు ఎదగాలని అందుకోసం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పాఠశాలల్లో చదువుతోపాటు మానవతా విలువలు కూడా నేర్పించాలని, మైనర్ పిల్లలకు వ్యక్తిగత శుభ్రత, శరీర పెరుగుదలలో మార్పులు, దాని పర్యావసనాల గురించి వివరించాలన్నారు. పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించేటప్పుడు వ్యక్తిగత విషయాలను చర్చించాలన్నారు. అలాగే బాల్య వివాహాలను నిరోధించాలని, లైంగిక దాడి బాధితులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను తెలియచేయాలన్నారు. జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గౌసియాబేగం మాట్లాడుతూ పిల్లలు ఏదైనా ప్రమాదం ఉందని గమనిస్తే వెంటనే 1098, 100, 181, 1930 లాంటి టోల్ ఫ్రీ నంబర్స్‌ను ఉపయోగించాలి అని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాలలో ప్రతి వారం ఒక కొత్త విషయం పై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత శుభ్రత, ఆపద సమయంలో ఎలారిపోర్ట్ చేయాలో చెప్పాలన్నారు. ప్రజ్వలసంస్థ ప్రతినిధి ఆంథోనిరెడ్డి మాట్లాడుతూ మనుషుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పద్మశ్రీ డాక్టర్ సునీతకృష్ణన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 30వేలమంది అమ్మాయిలను రక్షించి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ విద్యా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల టీచర్స్ కి అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ట్రాఫికింగ్ చట్టాలు. (బీఎన్ఎస్- భారతీయ న్యాయ సంహిత, ఐటీపీఏ- ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రివెన్షన్ యాక్ట్, పోక్సో- ప్రివెన్షన్ అఫ్ చిల్డ్రన్స్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్స్ యాక్ట్, జేజే జువినల్ జస్టిస్ యాక్ట్‌ల గురించి వివరించారు. ఈ శిక్షణలో లఘు చిత్రాల ద్వారా, పవర్ పాయింట్ ప్రేసంటేషన్, గ్రూప్ డిస్కషన్ ద్వారా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, స్టేట్ కోఆర్డినేటర్ సురేష్‌కుమార్, కోఆర్డినేటర్ రాము, జనగామ జిల్లా నుండి కేజీబీవీ, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కోసం ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుంది

**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ**

**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

*మహాదేవపూర్, జూన్ 27, ప్రభాతవార్త*

దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్రప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని



దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200 మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. అనంతరం మహదేవ్ పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్ అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, సీడీపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 27 ప్రభాతవార్త :*

జులై 7న నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాకేంద్రాలలో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలని ఎంఈఎఫ్ జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న మాదిగ అన్నారు. హనుమకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీలో ఎంఈఎఫ్ యూనివర్సిటీ ఇన్చార్జి బొక్క మొగిలి ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఈఎఫ్ జాతీయ నాయకులు కుమ్మరి రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూజులై 7న ఎమ్మార్పీఎస్



ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లా కేంద్రాలలో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాల

న్నారు. హనుమకొండ జిల్లాలో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ఆవిర్భావ దినోత్సవం మాదిగ ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దామన్నారు. సమావేశంలో ఎంఈఎఫ్ ఆర్టీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆకారపు మురళి మాదిగ, సీనియర్ నాయకులు తోట శ్రీనివాస్ మాదిగ, కిరణ్ మాదిగ, రాములు మాదిగ, మహర్షి మాదిగ, వేణు మాదిగ, గట్టయ్య మాదిగ పాల్గొన్నారు.

# అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా.

## .ప్రశ్నించే నైతిక హక్కు ప్రాంత వాసిగా నాకు ఉండదా

పరకాల (ప్రభాత వార్త):

ఓ కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా..? అని మున్సిపల్ 21వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్ ప్రశ్నించారు. శుక్రవారం బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీజేపీ నాయకుడు జయంత్ లాల్ పై పెట్టిన అక్రమకేసు పై భాధితులు సూర విజయ రాజయ్య దంపతులు ఇరువురు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ మాట్లాడుతూ పరకాల పట్టణానికి చెందిన సూర రాజయ్య గత రెండేళ్ల తన ఇంటి స్థలంలో కొంత ఆక్రమణకు గురైందంటూ తన భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారంటు ఆవేదనతో పలు మార్లు మున్సిపల్ అధికారులకు, కలెక్టర్ కి వినతి పత్రాలతో తన గోడు వెళ్ళబోసుకున్న ఫలితం దక్కక పోవడంతో తనను కలవగా దిని పై జరిగిన అన్యాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ని కలిసి పై విషయం పై వివరించిన వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులను ఆక్రమంగా నిర్మించిన గోడను కూల్చివేయాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారన్నారు.అప్పటి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మ పోలీస్ ప్రొటెక్షన్ తీసుకొని అక్కడి అక్రమ కట్టడాలను గోడను కూల్చరన్నారు.గత కొద్దిరోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ గా భాధ్యతలు తీసుకున్న రెండు రోజులకే అక్రమ కట్టడాలకు అనుమతులు ఇవ్వడంతో ఇదే అంశం పై మున్సిపల్ కమిషనర్ సుష్మ ని అడుగగా పరకాల ప్రాంతంలో నాలాలపై, కల్వర్టులపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను ప్రశ్నించినందుకు నాపై లేనిపోని నిందలు వేస్తూ బీజేపీ పార్టీ ని, పార్టీ ఉనికిని దెబ్బతీయాలనే దురుద్దేశంతో అక్రమ కేసులు పెట్టి నన్ను దోషిగా చూపించాలనే కుట్ర పన్నారని మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ అన్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా..కాళీ ప్రసాద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ పై అక్రమ కేసులు పెట్టినందుకు అనేక సందర్భాలలో మా కౌన్సిలర్లు ఇబ్బందులకు గురి చేసినందుకు కాంగ్రెస్ నాయకులపై అధికారులపై ఆయన స్పందిస్తూ మీరు ఎలాంటి అక్రమ కేసులు బనాయించిన ప్రజల తరపున పోరాడటానికి మా కార్యకర్తలు నాయకులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. రాజకీయంగా మాజీ కౌన్సిలర్ ను అనగదొక్కాలని చూస్తుంటే బిజెపి పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బీజేపీ నాయకుడిపై పెట్టిన అక్రమ కేసును వెనక్కి తీసుకోవాలని కోరారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పరకాల మున్సిపాలిటీలో అత్యధిక సీట్లు బిజెపి పార్టీ కైవసం చేసుకొని కాషాయం జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య ,మాజీ కౌన్సిలర్స్ కొలనుపాక భద్రయ్య , బెజ్జంకి పూర్ణాచారి ,బాసాని సోమరాజు, ఎర్ర రామన్న , మేకల రాజవీరు , కానుగుల గోపినాథ్ , పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం గుండెబోయిన నర్సయ్య,వెళి శెట్టి శారద, గణేష్ , నరేష్ , మరాఠి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు

# వైద్య విద్య కళాశాలల్లో వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక

జూన్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాల, పిఎంఎస్ఎస్ వై, జిఎంహెచ్, ప్రభుత్వ ఛాతి, క్షయ, ఎంజీఎం, సీకేఎం ఆసుపత్రులను క్షేత్ర స్థాయిలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ పరిశీలించారు.ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి,నర్సంపేట,జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, హనుమకొండ వరంగల్ జిల్లాల్లోని అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రుల



సూపరింటెండెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎంజీఎం, సీకేఎం ఆస్పత్రుల్లోని నియోనాటల్ వార్డులను సందర్శించి అక్కడున్న సౌకర్యాలను కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, కేఎంసి ఏడి రమేష్, ప్రసాద్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరి, సికేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మల, ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీత, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వీధి ద్విపాలు లేక అంధకారంలో ఎక్సైజ్ కాలనీ

ప్రభాతవార్త సుబేదారి

:హనుమకొండ సుబేదారి ఎక్సైజ్ కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం గల కాలనీలో నెలలు గడిచిన వీధి ద్విపాలు లేక కాలనీవాసులు రాత్రి వేళల్లో బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు వీధి ద్విపాల గురించి పట్టించుకునే నాధులే లేకుండా పోయారని కాలనీవాసులు వాపోతున్నారు ఇప్పటికైనా వీధి ద్విపాలను ఏర్పాటు చేసి కుక్కలు ,దొంగల నుండి కాలనీని కాపాడవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్



రాయపర్తి ప్రభాతవార్త జూన్ 27 వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి..గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు వంగాల మణెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి చిత్రపటానికి నివాళ్ల అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి...మరియువశపాక నర్సయ్య ఇటీవల అనారోగ్యం తో గాయపడి హాస్పిటల్ లో చికిత్స తీసుకొని, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని ఇంటి వద్ద పరామర్శించిన.... రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులు స్థానిక సంస్థల్లో గెలుపొంది రాజ్యాధికారం చేపట్టాలి

రాయపర్తి ప్రభాతవార్త జూన్ 27

వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ విస్తృతస్థాయి సమావేశం దుగ్గొండి మండలం గిర్నిబావి వద్ద నందన గార్డెన్ లో జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గౌరవ బండ ప్రకాష్ హాజరై రాష్ట్రంలో ఉన్న ముదిరాజులకు దిశా నిర్దేశం చేసినారు పార్టీలకతీతంగా రాబోయే స్థానిక సంస్థలలో మన ముదిరాజుల యొక్క బలం ఓటు ద్వారా చూపించాలని మన ముదిరాజు బిడ్డలని గెలిపించుకోవాలని అందరూ ఐక్యంగా ఉండి ఎక్కువ సీట్లు సాధించి రాష్ట్రంలో నెంబర్ వన్ స్థాయిలో ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు. మన ముదిరాజుల కులానికి జరుగుతున్న అన్యాయాన్ని మనము రాజకీయంగా ఎదిగి మన పరిపాల మనమే చేసుకోవాలి. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మన ముదిరాజులకు జరుగుతున్న అన్యాయాన్ని బీసీ డీ నుంచి బీసీఏలోకి మార్చడం, మన రాష్ట్ర ముదిరాజులకు తెలంగాణ మత్స్యకార బంధు, ఏర్పాటు చేయడం, రాజకీయంగా మనకు సుమారుగా 20 ఎమ్మెల్యే సీట్లు గెలుపొందే ఛాన్స్ ఉంది కావున రిజర్వేషన్లపరంగా ఎమ్మెల్యే సీట్లు కూడా మనకు కేటాయించాలి, ముదిరాజులు తలుచుకుంటే 40 ఎమ్మెల్యే సీట్ల వరకు గెలువచ్చని గౌరవనీయులు బండ ప్రకాష్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి, మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమన్న, ఎన్నారై సెల్ నుంచి సానబోయిన రాజ్ కుమార్, 12 మండలాల నుంచి ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు,సుమారుగా 1000 మంది సభ్యులు ఇట్టి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసినారని, గౌరవనీయులు బండ ప్రకాష్ తెలియజేశారు. ప్రతి సొసైటీ నుండి అధ్యక్షులు కార్యదర్శి అలాగే మహాసభ ముఖ్య నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు హాజరై సభను విజయవంతం చేసినారు. రాజకీయ పార్టీలు ముదిరాజులకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించకుండా తమ తడాఖా చూపెడతామని ముదిరాజ్ మహాసభ నాయకులు మాట్లాడినారు. వరంగల్ జిల్లా సమావేశం ఇది మొదటి మెట్టు అని ఇంకా ప్రతి మండలానికి ప్రతి జిల్లాకు ప్రతి గ్రామానికి విస్తరించిముదిరాజు బాగోవుల్ని ముదిరాజ్ మహాసభ చూసుకుంటుందని తెలియజేశారు.

# వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలి మున్సిపల్ కమిషనర్ సుష్మ

పరకాల జూన్ 27 (ప్రభాత వార్త)

వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసె న్స్‌లు తీసుకోవాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం పట్టణ భర్త కావాణిజ్య వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్‌లు తీసు కుని మున్సిపల్ ఆదాయం పెరిగేందుకు సహకరించాలన్నారు. వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్న భవనాలను రెసిడెన్షియల్ క్యాటగిరి నుం చి కమర్షియల్ మారుస్తున్నామని, లైసెన్స్ ఉన్న షాపుల కొలతలను పరి శీలించి సరిగా ఉన్నాయో లేదో నిర్ధారించుకుంటామన్నారు. వ్యాపార లైసెన్సులు తప్పనిసరిగా పొందాలని లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ఖండించండ

జూన్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కమిషనర్ ఆఫీస్ హైదరాబాదు నందు ధర్నాకు వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజాస్వామ్యక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.శుక్రవారం హనుమకొండ జిల్లాలో పరకాల లో జిల్లా అధ్యక్షుడిని కమలాపురం అయినవోలు దామెర నడి కూడా తదితర మండలాలలో గ్రామపంచాయతీ కార్మికులను ఇండ్లలోకి వెళ్లి అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు ఆరు గ్యారెంటీలతో పాటు ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్యం అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి అరెస్టులు చేయడమే ప్రజాస్వామ్యమా అని అనే ప్రశ్నించారు గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్కు ప్రజాస్వామ్యం విషయంలో ఎలాంటి వ్యత్యాసం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఇలాంటి అక్రమ అరెస్టులను భవిష్యత్తులో చేయకుండా చూడాలని దీనిపైన ప్రజాస్వామ్యవాదులు ప్రజా సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని చక్రపాణి పిలుపునిచ్చారు.

# పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలలో 89.85 శాతం ఉత్తీర్ణత

(ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 27 :

ఈ నెల జూన్ 3 నుండి 13 వరకు జరిగిన పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించి హాజరైన బాలురు( 277)బాలికలు(186)మొత్తం 463 లకు గాను ఉత్తీర్ణులైన విద్యార్థుల బాలురు (249)బాలికలు (167) మొత్తం 416. మొత్తం మీద బాల బాలికల పాస్ శాతం 89.85 అని జిల్లా విద్యాశాఖ అధికారిణి డి వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు.

# విలువలు గల సీనియర్ జర్నలిస్ట్ మహేందర్ అకాల మరణం బాధాకరం

జూన్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వరంగల్ సీనియర్ జర్నలిస్ట్, ది హన్స్ ఇండియా బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ అనారోగ్యంతో నిన్న రాత్రి తుది శ్వాస విడిచారు... వారి అకాల మరణం పాత్రికేయ లోకానికి తీరని నష్టమని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు వినయ్ భాస్కర్ అన్నారు. ఉన్నత పాత్రికేయ విలువలు కలిగిన సీనియర్ పాత్రికేయుడు మహేందర్ అని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. మహేందర్ కుటుంబ సభ్యులకు, జర్నలిస్ట్ మిత్రులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పోగొట్టుకున్న బ్యాగును తిరిగి అప్పగించిన సుబేదారి పోలీస్ సిబ్బంది

(ప్రభాత వార్తా సుబేదారి:

హనుమకొండలోని గోపాలపూర్ కి చెందిన అమ్మద్ యూసఫ్ అలీ శుక్రవారం రోజున ఉదయం వ్యాపార నిమిత్తం హైదరాబాద్ కి వెళ్లి పని ముగించుకొని తిరిగి ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి తన వెంట బ్యాగ్ తీసుకొని అందులో ట్రిమ్మర్స్ (సెలూన్ ) షాప్ కు చెందినవి. ట్యాక్సీ కార్ లో హనుమకొండ కు బయలుదేరి వస్తుండగా సాయంత్రం 6 గంటలకు నక్కలగుట్టలోని గిలీడి చేరుకోగానే తన వెంట తెచ్చుకున్న బ్యాగు కనిపించకపోయేసరికి వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లీ. రంజిత్ కుమార్ కి ఫిర్యాదు చేయగా సీసీ కెమెరాల టెక్నీషియన్ అయినా పవన్ కుమార్ వెంటనే స్పందించి సీసీ కెమెరాలు సహాయంతో పోగొట్టుకున్న బ్యాగులో సుమారు 1,50,000 విలువగల ట్రిమ్మర్స్ ఉండగా వెతికి యూసఫ్ అలీకి అప్పగించినది.